





www gurukrupa.info 83672 00045





## సద్గురువుకు దగ్గర కావాలి అంటే...?

గురువుగారూ, ఇప్పుడు మీరు దగ్గర కావాలంటే మీరు చెప్పినట్టు నడుచుకోవాలి. అలా మీమీద ప్రేమ పెరగాలి. మీరు చెప్పినవి శ్రద్ధగా చేయాలంటే దానికి ఎలా ఉండాలి?

**గురువుగారు :** ప్రేమ ఉంటే ఆటోమేటిక్‌గా చేస్తావు. దానికేమీ రూల్స్ అక్కర్లేదు, నియమాలు అక్కర్లేదు, దానికేమీ పెద్ద విశేషాలు తెలుసుకోవాల్సిన అవసరమూ లేదు. ఏం లేదు. ప్రేమ ఉంటే ఇటువంటి సత్సంగాలు కూడా అవసరం లేదు. అది (ప్రేమ)గానీ ఉంటే!

**గురుబంధువు :** అది ఇంప్రూవ్ చేసుకోవడం ఎట్లా?

**గురువుగారు :** అదే అవుతుంది, చేస్తూ ఉంటే అవుతుంది. ఆ పని అలా చేస్తూ ఉంటే మనకు ఎటువంటి ఫలితాలొస్తాయో తెలుస్తూ ఉంటాయి. తెలిసేకొద్దీ ఇంకా ఇంకా విజృంభిస్తుంటాము. అది లేదనుకో, ఊరకనే రూల్స్ ప్రకారంగా చేసినట్లవుతుంది. మీరు చెప్పారు, కానీ నేను చెయ్యలేకపోయాను అని అనాల్సివస్తుంటుంది. చెయ్యలేకపోవడం ఎందుకు జరుగుతుంది అనంటే ప్రేమ అంత బలంగా లేకపోవడం, ఆ చేసేటపుడు దేని గురించి చేస్తున్నామో దాని మీద ఎక్కువ ప్రేమ ఉండటం... ఈ రెండే కారణం. మీమీద నాకు అపారమైన ప్రేమ ఉంది, మీమీద కంటే ఇంక దేనిమీదా ప్రేమ లేదు, అయినా చెయ్యలేకపోతున్నాను అంటే మాత్రం అది అబద్ధం.

**గురుబంధువు :** ప్రేమ ఎంత ఎక్కువ ఉంటే అంత గ్రేస్, బ్లెస్సింగ్స్, ఎక్స్‌పీరియన్స్ వస్తాయా? గురువుగారూ?

**గురువుగారు :** ఏంలేదు, ప్రేమ ఎక్కువున్నా, తక్కువున్నా, దానికి, దీనికీ ఏం సంబంధం లేదు. ప్రేమ ఎక్కువుంటే నువ్వు అనుభవిస్తావు ఎక్కువ. గ్రేస్ క్వాంటిటీలో ఏమీ తేడా రాదు. ప్రేమ ఉన్నా, లేకపోయినా, నీ మీద ఉండే గ్రేస్ అట్లాగే ఉంటుంది కానీ నువ్వు ఉపయోగపెట్టుకోవు. ప్రేమ ఉంటే ఉపయోగపెట్టుకుంటారు. ఎక్స్‌పీరియన్స్ చేస్తారు.

**గురుబంధువు :** చెయ్యలేకపోతున్నాము అన్నపుడు అది చేయాలంటే ప్రేమ ఉండాలి అన్నారు కదండీ. అది ఉండాలంటే ...

**గురువుగారు :** దానికేమీ లేదు.

**గురుబంధువు :** మార్గం లేదంటారా?

**గురువుగారు :** దానికై దానికి కలగాలి, అంతే. కొంతమందికి కలిగి, వేరే వేరే వాటి ద్వారా పోతుంది అనుకున్నపుడు సత్సంగాల్లాంటివి, ఎక్కువ కాంటాక్ట్‌లో ఉండటంలాంటివన్నీ దోహదం చేస్తాయి, అంతే. అవి ప్రేమను పుట్టించవు. ఒక కంచెలాగా ఉపయోగపడతాయి, అంతే.

**- సాయిపథం, శిరిడీ**



ఆశ్రయించడం సామాన్య విషయమే. కొంతమంది మాత్రం వారి ప్రేమానుబంధానికి, అనుగ్రహపాశానికి బద్ధులై బిడ్డ తల్లిచుట్టూ తిరుగుతున్నట్లు తిరుగాడుతుంటారు. అలాంటి వారే ప్రదోషం మామ. 'ప్రదోషం' అని వారి సార్థకనామం చెపుతున్నట్లు స్వామివారి జన్మనక్షత్రానికి స్వామివారు ఏ ప్రాంతంలో ఉన్నా సరే! అక్కడకు వెళ్ళి స్వామివారిని దర్శించుకొని సాష్టాంగ ప్రణామాలు ఆచరించే వరకు ఆనాడు మంచినీళ్ళు కూడా ముట్టుకునేవారు కాదు వెంకట్రామయ్యర్.

అది మహారాష్ట్రలోని సతారా అయినా, కర్ణాటకలోని హంపి అయినా, ఏ మారుమూల పల్లె అయినా పరమశివులైన పరమాచార్యస్వామిని ఈ పరమభక్తుడు సేవించుకోవాల్సిందే, దర్శించుకోవాల్సిందే! దశాబ్దాల పర్యంతం ఈ క్రమాన్ని తప్పలేదు ప్రదోషంమామ. ఈశ్వర అనన్యభక్తి సంద్రంలో మునిగిన అరవైమూడుమంది నాయనార్లతోపాటు శ్రీవారు ప్రదోషం మామను అరవైనాలుగవ నాయనారుగా పిలిచేవారు. అతనికి ఈశ్వరుని పట్ల, నడిచే ఈశ్వరుడైన స్వామివారి పట్ల ఉన్న భక్తికి ఇంతకంటే తార్కాణం ఏముంటుంది? ప్రదోషం మామ స్వామివారిని మనసు నిండా నిలుపుకొని 'భక్తుడు – భగవంతుడు' ఇద్దరూ ఏకమయినారు. ఇందుకు తార్కాణమా అన్నట్లు ఒకనాటి ప్రాతఃకాలంలో స్వామివారు మామతో మణివాచక పదికము నుండి ఒక శ్లోకములో మొదటి వాక్యం మామను అనమని రెండవవాక్యము తాను అంటూ ఇద్దరూ వల్లె వేస్తున్నారు. దాని అర్థం ఇలా ఉంది. "దైవమా! మా చెంతకొచ్చి మాకు అందినావు. మమ్మల్ని నీలో కలుపుకున్నావు". గురుపరంపర మానవాళికి చేసిన మేలును కేవలం కొన్ని అక్షరాల్లో 'అమృతవాక్కులు'గా మణివాచకంలో పంచుకుంటే వల్లెవేయించి మరీ విశ్వాత్మ స్వరూపుడైన గురువు విశేషంగా దీవించారు. ఇలా ఈ వల్లె వేసే క్రమం రెండు గంటలు కొనసాగింది. అంతేవాసులు, భక్తజనులు పరివారము అందరూ ఈ విశేషసంఘటనను చూసి పరమానంద స్థితులయ్యారు. మామకు కొంత సమయం పట్టింది స్వామి చేస్తున్న విషయాన్ని అర్థం చేసుకోవడానికి. అవగతమయ్యాక మామ ఆనందానికి అవధులు లేవు. అద్వైత పరభాషలో భక్తుడు, భగవంతుడు ఒక్కటయ్యారు.

సద్భక్తుల జీవిత విశేషాలే భగవంతుని లీలావినోదాలు. శ్రీసాయి అందుకేనేమో అనేవారు "నీకు, నాకు మధ్య గల అడ్డుగోడను నిర్మూలించుము. అప్పుడు మనిద్దరి మధ్య మార్గమేర్పడును. మనిద్దరము దగ్గరగా ఉంటాము" అని. ప్రదోషం మామతో పాటు మనమూ స్వామివారిని గుర్తు చేసుకుందాం రాబోయే సంచికలో (సశేషం)

– గురుకృప



సంపుటి : 24
సంచిక : 5



నవంబర్ 14
2021

గురుకృప



# సాయివంటి దైవంబు లేడోయి... లేడోయి...

ప్రజలందరి నోట సాయినామం పలకాలి!
సర్వత్రా సాయిరూపం రంజిల్లాలి!
ముజ్జగాలు సాయి మహిమతో ముప్పిరిగొనాలి!
సాయిపద రవళులు మన హృదయకుహరంలోని నిశ్శబ్దనిశీథిలో
ప్రతిధ్వనించాలి. ప్రణవనాద వీచికల్లా సాయిజ్ఞానసౌరభాలు
సర్వత్రా వ్యాపించాలి. ఆ సుజ్ఞానసౌరభాల ఆస్వాదనలో
మన మనసులు మత్తెక్కాలి!
సాయి ప్రేమామృతధారలు అంతటా నిరంతరం వర్షించాలి!
ఆ ప్రేమామృతధారలలో తడుస్తూ, ఆ జ్ఞానసౌరభాల మత్తులో
ఆనందంగా నర్తిస్తూ 'సాయివంటి దైవంబు లేడోయి లేడోయి!'
అని అందరూ ఏకకంఠంతో గానం చేయాలి!
అదే నా ఆశ, ఆశయం, ఆకాంక్ష! అదొక మధురస్వప్నం.
ఆ స్వప్నసాఫల్యం కోసం శ్రీసాయినాథుని అనన్యప్రేమతో ఆర్ద్రతతో
ప్రార్థించడమే మనం చేయగలిగింది, చేయవలసింది.

– శ్రీబాబూజీ

## లోపలి పేజీలలో

పథగామి – గురుకృప 4
ఆరాధన - ఆలోచన – ఫణి, చెన్నై 9
సద్గురు సమ్మోహానం - సాయినామ జగన్మోహానం – నామం జగన్మోహన్ రెడ్డి 25
27 ఈ విషయాన్ని మాత్రం ... – శ్రీబాబూజీ
28 నిరంతర సాయి ఊసు, సాయి ధ్యాసే అసలైన ధ్యానం – శ్రీబాబూజీ
29 గురుకృపాలహరి – గురుకృప



నిర్వహణ : గురూజీ ఆశీస్సులతో – గురుబంధువులు
GURUKRUPA
Printed at : Ramakrishna Printers, Visakhapatnam. Web : www.gurukrupa.info



## పథగామి

గురువుగారి గురించి చెప్పాలంటే అది తనివి తీరదు. అది తరుగులేనటువంటి గని లాంటిది. అది ఊటలా ఊరుతూనే ఉంటుంది. గురువుగారి స్మృతి, శృతి మధురం అదే మధురాష్టకం. ఎవరి అనుభవాలు వారివి. ఎవరి ఆనందం వారిది. ఆయన మనకిచ్చినటువంటి ఆశీర్వచనం, అనుగ్రహం వారితో ఒక్క దినం గడిపినటువంటి వారికైనా సరే, సంవత్సరముగా గడిపినటువంటి వారికైనా సరే, పది సంవత్సరములు గడిపినటువంటి వారికైనా **“ఆనందం** అనే **అనుభూతి**” మాత్రం ఒకటిగానే ఉంటుంది. ఎక్కువకాలం ఉన్నవారు, ఎక్కువ అనుభవించారు అనేదే తప్పు, బేధం ఉండదు. అదే వారి సమత.

గురువు ఎందుకొచ్చారు? ఏ పనికోసం వచ్చారు? వాళ్ళ నుంచి నేర్చుకొని, మనమేం చేయాలి అన్నవి రెండు అంశాలు. ఈ రెంటికి మనకి సమాధానం దొరికినట్లయితే జీవితం ఒక దారిన పడుతుంది. పెద్దవాళ్ళు మనకోసం జీవిస్తారేగాని, వాళ్ళకోసం జీవించరు. భూమి మీదకు దిగి భవబంధములు అనుభవించవలసినవి లేనటువంటివారు. అయినప్పటికీ కూడా కేవలం మనలను నడిపించడం కోసం, మన మధ్యలో తిరుగాడుతూ, మనకు మార్గం చూపడం కోసం, మన జీవితాలను ఎలా సరిదిద్దుకోవాలో, చక్కదిద్దుకోవాలో తెలియచేస్తూ, ఇష్టం ఉన్నవారిని తీర్చిదిద్దేందుకు వచ్చారు. కష్టాన్ని ఎలా ఎదుర్కోవాలి, సుఖాన్ని ఎలా అనుభవించాలి? రేపు గురించి ఎలా ఆలోచించాలి? సేవ అంటే ఏమిటి? ప్రేమ అంటే ఏమిటి? ఆనందం అంటే ఏమిటి? గురువు అంటే ఏమిటి? ఆధ్యాత్మికత అంటే ఏమిటి? సద్గురుపథం అంటే ఏమిటి? సత్‌సంకల్పం అంటే ఏమిటి? సత్కర్మాచరణ అంటే ఏమిటి? సత్యం అంటే ఏమిటి? సత్యాన్ని ఎలా అంటిపెట్టుకోవాలి? అనుగ్రహం అంటే ఏమిటి? నిబద్ధత అంటే ఏమిటి? ఇవి అన్నీ మనకు తెలియచేయడం కోసం వాళ్ళు అనుభవించి, ఆచరించి, మనకు చూపుతున్నారు. అందుకోసం వస్తారు. అట్టివారే సద్గురువులు. వారే శ్రీబాబూజీ.

ఒకసారి వారిని చూస్తే, ఒక్కసారి వారి చెంతకు చేరువయితే, వారి మాటలు వింటే, వారితో కొన్ని క్షణములు గడిపితే, ఇంకా ఇంకా ఇంతకు మించి కావలసిందేమీ లేదు అని, ఇంకా ఇంకా పొందాలని అనిపిస్తుంది. నిరంతరం వారి సాన్నిధ్యంలోనే ఉండాలనిపిస్తుంది. గురువుగారు గోష్ఠి చేస్తుంటే చెవులు వింటున్నాయో లేదో తెలియదుగానీ, కళ్ళు మాత్రం ఆయన్ను చూస్తుంటాయి. ఆయన్ను చూస్తున్నప్పటి ఆనందాన్ని మనసు అనుభవిస్తుంటుంది. ఇది దర్శనం అంటే. వినిపిస్తున్నా కూడా వారి ప్రతి కదలికను గమనిస్తుంటాం. గురువుగారు అలా కూర్చున్నారు. ఇలా చూస్తుంటారు.





ఆయన్ను చూస్తూ ఉండాలని. కాసేపు అట్లా చూసేటప్పటికి మనకు ఫోటోలో బాబా కనిపించరు, కూర్చున్న సంగతీ కనిపించదు, కళ్ళ నుండి నీళ్ళు కారుతాయి. అది కాదు చూడటమంటే. ఆ ధ్యాసలో ఉండటం, ఆ ఊసులో ఉండటం!

– శ్రీబాబూజీ

## గురుకృపాలహరి

**తెలియనివారికి తెరమరుగు... కన్నుల యెదుటను గాంచిన జగమిది,**
**పన్నిన ప్రకృతియు బ్రహ్మమే, ఇన్నిట నుండగ నిదిగాదని హరి, గన్న చోట వెదకగబోనేలా!**

అంటూ మనిషి మానసాన్ని తన పదశోభతో తేటతెల్లం చేసారు శ్రీఅన్నమాచార్యస్వామి. కళ్ళముందు కనపడే జగత్తు, ఆ జగత్తు మాటునే మనతో శోభించే దైవత్వము, ఆ కూల్చలేని ‘అడ్డుగోడల’ తెరలను తొలగించుకోలేక అంతటా ఉన్న ‘హరి’ని (దైవాన్ని) కాదని ఎక్కడో ఉన్నాడని వెతకటానికి మనిషి ఉవ్విళ్ళూరతాడు. అయితే మన మధ్యనే తిరుగాడే ‘గురువ’నే దైవాన్ని దర్శించుకుంటే, తెలుసుకుంటే, అర్థం చేసుకుని ఆంతర్యంలో నిలుపుకుంటే అదే ‘ఇష్టం’గా మారుతుంది. అదే నిజమైన ‘ఆనందధామమని’ అర్థమవుతుంది. ఆ ‘సన్నిధానమే’ మనకు గమ్యస్థానమని బోధపడుతుంది. ‘గురుచరణాలలో’ మన మనసు లగ్నమవుతుంది. ఆచరించి, మన మధ్యలోనే చరించిన ఆచార్యవరేణ్యులు, ప్రాతఃస్మరణీయులు అయిన పరమాచార్యస్వామి నడయాడిన ఈశ్వరులే! కన్యాకుమారి నుండి కాశీ వరకు వారి పవిత్ర పదస్పర్శతో పునీతమయిన భారతావని అదృష్టం ఇంతని చెప్పగలమా? పరమేశ్వరుడు కరచరణాదులతో అవనికి విచ్చేస్తే వారి సేవకులు, ఉపాసకులు, అంతరంగికులు, అనుయాయులు, బిడ్డలు ఎవరు మాత్రం వారిని విడిచి ఉంటారు! వారూ మనకు మార్గదర్శనం చేయడానికి అవనికి విచ్చేస్తారు. మనకు తెలియకుండానే మనతో వచ్చేస్తారు. మనకు ఉండవలసింది కేవలం ఆ గుర్తింపే! భగవంతుని ఉనికి భాగవతుల ఆచరణలోనే తెలుస్తుందని నానుడి. భాగవతులు– భక్తిమాత్రోప జీవులకు దీపస్తంభాలై దారి చూపిస్తారు. వాళ్ళ జీవితక్రమాన్ని దర్శించుకున్నపుడు ఎత్తుపల్లాల జీవిత గమనంలో మనకు సద్గురు చరణాలను ఎలా పట్టుకోవాలో ఎరుకలోనికొస్తుంది. జీవనవిధానం అవగతమవుతుంది. అలాంటి దీపస్తంభాల్లో ఒకరు శ్రీవెంకట్రామయ్యర్. వీరిని అందరూ ‘ప్రదోషం మామ’గా ప్రేమగా పిలుచుకుంటారు. ఎందరో ప్రజలు, విజ్ఞులు, రాజులు, రాజకీయ నాయకులు వారి వారి అవసరాలకు, కోర్కెలకు స్వామివారిని



## నిరంతర సాయి ఊసు, సాయి ధ్యాసే అసలైన ధ్యానం

మీకు ఇష్టం ఉంది, ఇష్టాన్ని పెంచుకునేదానికి సత్సంగం ఉపయోగపడుతుంది. అంతవరకే. ఇష్టం లేకపోతే ఇష్టాన్ని పుట్టించేటువంటిది కాదు. ఆ పెంచుకోవడమనేటువంటిది మీకు ఇష్టం గనుక. పాతరోజుల్లో పొయ్యి రాజేసేవాళ్ళు. ఇప్పుడు రాజెయ్యడం లేదులెండి. కొంచెం కిరోసిన్ పోసి, ఉఫ్ ఉఫ్ అని ఊదేవాళ్ళు. ఊదడమనేటువంటిది ఇంకా పెద్ద మంట కావడానికి. చిన్న మంట పెద్ద మంట కావడానికోసం ఈ సత్సంగాలనేవి. ఉఫ్ ఉఫ్ అని ఊదడం. అది బాగా మండి, వంట చేయడానికి పదిమందికి ఉపయోగపడుతుంది. ఉఫ్‌మని ఊదకుండా వదిలేశామనుకో, మండటానికి మాత్రం మంట మండుతుంది. కానీ వెంటనే పోతుంది. (బాబా దగ్గర కూర్చోలేకపోతున్నామే అని ఎప్పుడూ గిల్టీగా అనిపిస్తుంది). కూర్చోవడమే కాదు, మనమేం చేసినా ఇంకాక నేను చెప్పానే ఆ ధ్యాస... సాయి ఊసు, సాయి ధ్యాస అని నేను చెప్పింది. అంతే తప్పితే బిగదీసుకొని నువ్వు ఎంతసేపు కూర్చున్నావన్నది లెక్కకాదు. నువ్వు నిలబడేటపుడు ఏం చేస్తున్నావనే దానిమీదనే కూర్చోవడం ఆధారపడి ఉంటుంది. ఇరవై నిమిషాలపాటు మీరు ధ్యానంలో కూర్చుంటే, ఆ ఇరవై నిమిషాలపాటు ధ్యానం కుదరాలి, బాబాపట్ల మీకా ధ్యాస కుదరాలి అనంటే, మిగతా ఇరవైమూడు గంటల నలభై నిమిషాలపాటు మీరేం చేసారనే దానిమీద ఆధారపడి ఉంటుంది. అది సరిగ్గా చేస్తే ఇది కుదురుతుంది. ఇది కుదిరిందంటే దాన్ని ఇన్‌ఫ్లూయెన్స్ చేస్తుంది కొద్దిగా. మళ్ళా అది కరెక్ట్‌గా ఉంటే ఇది ఇన్‌ఫ్లూయెన్స్ అవుతూ పోతుంటుంది. ఇట్లా ఒకదానికొకదానికి కాంప్లిమెంటరీగా ఉంటూ పోతుంటాయి. అంతే తప్పితే మనం మిగతా టైంలో ఏమైనా చేసి ఆ ఇరవై నిమిషాలసేపు హ్యాపీగా కూర్చుంటామంటే మాత్రం అది వీలుపడదు. మనకు గోల్ అంటూ ఒకటి ఉంటే ఆ గోల్‌వైపుకు మనం అడుగేస్తున్నామా, లేదా చూసుకోవడం, చెత్త వేయడం, చెత్త ప్రోగేసుకోవడం, ఇటువంటివి తగ్గిస్తే ఆటోమాటిక్‌గా ఇట్లా కూర్చుంటే అట్లా నిలుస్తుంది ధ్యానం. అంతే, ఏం చెయ్యనక్కరలేదు. మీరు ఇరవైగంటలు పనిచేయండి. ఏమీ ఇబ్బంది లేదు. ఈ కూర్చోవడమే కాకుండా బాబాకి సంబంధించినటువంటి ఏదైనా యాక్టివిటీ చేసినపుడు అదీ నేను చెప్పిన ఊసు, ధ్యాస. అట్లాగే కదలకుండా బాబా ఫోటోవైపే కళ్ళార్పకుండా చూస్తున్నామనుకోండి.. ఏమవుతుంది? కన్నీళ్ళొస్తాయి, అంతకంటే ఏం కాదు. ఇప్పుడు ఇందాకటి నుంచి మీరు నన్ను చూస్తున్నారు, నా మాటలు వింటున్నారు. కళ్ళార్పకుండా ఏమైనా వింటున్నారా? కళ్ళార్పుతున్నారు, కదులుతున్నారు, చూస్తున్నారు. అయినా కూడా కంటిన్యూస్‌గా నన్ను చూస్తూనే ఉన్నారు. అదీ బాబాని చూడటమంటే, మనం ఏమనుకుంటామంటే, ఫోటో ముందు కూర్చుని బిగదీసుకుని అట్లాగే





ఇలా చెబుతుంటారు. ఇలా నవ్వుతారు. ఇలా అన్నీ గమనిస్తుంటుంది మనసు. వారి పని ఏమిటి? అంటే ఎవరి ఒంట్లోనో, ఇంట్లోనో బాగా లేదు వాళ్ళకి ఆనందం ఇవ్వడమే. సాంత్వన కలిగించడమే. వారి సాన్నిధ్యం అవసరమైన చోట వారు ఉంటూ, మనం వారి చెంతలో ఉండటం అవసరమైతే మనల్ని రప్పించుకుంటారు. వారు తన కుటుంబంతో గడిపినటువంటి కాలం చాలా తక్కువ. ఇతరుల వద్ద, ఆశ్రితుల వద్ద, శిష్యుల వద్ద, ఆర్తుల వద్ద, అర్థార్థుల వద్ద, జిజ్ఞాసుల వద్దనే గడిపిన కాలమే ఎక్కువ. వారి కోసం జీవించడమే వారి పని. సాయి అప్పగించిన పైసల కోసం జీవించారు. వారు గురువు అవ్వడం వల్ల అలా చేయడం లేదు. వారు పని మీద మాత్రమే దృష్టి, శ్రద్ధ, ప్రేమ పెట్టారు కాబట్టే అన్నది మనం అర్థం చేసుకోవాలి. **ఎందుకని అంటే, అది బాబా అప్పగించిన పని కనుక. కేవలం ఆయన వద్దకు ఆకర్షించేది వారి అనుగ్రహభాషణాలు కాదు. ఆ భాషణాలతోపాటు వారి ప్రవర్తన, ఉపదేశాలతో పాటు వారి ఆచరణ. మనకు చెప్పేముందు వారు చేసారు, మనకు చెప్పిన తరువాత కూడా వారు చేస్తున్నారు.**

మనం గమనించుకోవలసినదేమిటి అంటే – ఆయన ఏం చేసారు, ఆయన మనకు ఏం చెప్పదలచుకున్నారు? ఒకటి ప్రేమ – హృదయమంతా ప్రేమను నింపుకో. దానిని అందరికీ, అందని వారికి పంచివ్వు. దోసిళ్ళకొద్దీ ఇవ్వు. ప్రతిదినమూ సదాలోచన – సద్భావమే వారిది. “అందరూ బాగుండాలి” అన్న అనుగ్రహపూర్వక ఆశీర్వచనం చేస్తారు. వారు ఆనందంలో ఉంటూ, ఆ పొందిన ఆనందాన్ని – ఆ మార్గాన్ని – ఇతరులకు రుచి చూపించాలి, అందించాలి. అందుకే వారు మన మధ్యలో ఉంటూ, మనతోబాటు జీవించి ఆ బాటను మనకు చూపి, నడవాలన్న ఆసక్తి కలవారిని నడిపించడానికి సిద్ధంగా ఉన్న సిద్ధపురుషులు గురువు.

వారి సన్నిధిలో జరిగిన ఒక సన్నివేశమో, సంఘటనో – మనకు కనువిప్పు కలిగిస్తుంది. నా సమాధి సమాధానమిస్తుంది. అక్కడ చేయవలసింది – చేయకూడనిది ఏదైతే ఉన్నదో, ఆ రెంటి మధ్యనున్నటువంటి తేడాను గమనించేలా చేస్తారు. మనసులోని మాలిన్యాన్ని తొలగిస్తారు. ఆ లీలతో అందరికీ ఆనందం, కాని అతనికి వికాసం. ఇది లీలా మానుష విగ్రహుని బోధ. జీవితానికి సమాధానం లభిస్తుంది. అలా అందిస్తారు. మిగిలిన అందరికీ అది సూక్తి. మనకు మంచి విషయం అది. ఇలా గురువు గురించి ఎంత చెప్పినా తనివి తీరదు. ఎవరి ఆనందం వారిది, ఎవరి అనుభవం వారిది. “తనదైనరుచి తనదిగాన” అన్న, విశ్వనాథ సత్యనారాయణగారిని “ఎందుకండీ ఇన్ని



రామాయణాలుండగా – ఇంకా రామాయణం రాయడం ఎందుకు అంటే” – “రోజూ తినే అన్నమే ఈరోజూ తింటున్నాం కదా! అన్నారు. నిన్నటి రుచి నిన్నటిది ఈరోజుది ఈరోజుది. నిన్న తిన్నాం కదా అని ఈరోజు మానేస్తున్నామా?” అన్నారు.

సర్వజీవులకూ సద్గురు సన్నిధే నిజమైన పెన్నిధిగా గుర్తించు. ఆయన మనకోసం వేసిన పది అడుగులు గమనిస్తే మనం వేసింది ఒక్క అడుగేనని గుర్తింపుకొస్తుంది. హృదయమును ప్రేమతో నింపుకోవడం, దానిని దోసిళ్ళ కొద్దీ సాటి, తోటివారికి పంచడమే సేవ. తోటివారికి మనం చేయగలిగినంత సాయం చేయండి. వారు ఆపదలో ఉన్నాడు, ఎంత  చేయగలిగితే అంత చేయండి. కనీసం, “అయ్యో! వాడు ఆపదలో ఉన్నాడే, అది పోవాలి అని మనసులో ప్రార్థించు, దయ చూపించు. లేదు భౌతికంగా చేయగలిగినంత చేయి. లేదా మానసికంగా చేయి”. వాడి యొక్క మేలు కోసం నీవు నీ పనిమానుకొని వాడి పని చేయి. మరి నా పనో అనుకుంటే – నీ పనిని అప్పుడు గురువుగారు చేస్తారు. నీవు ఎప్పుడైతే అవతలి వారి గురించి చూస్తావో, అప్పుడు నీ గురించి ఆయన చూస్తాడు. మనం మన గురించే చూసుకుంటుంటే – ఇక నేను చూడాల్సింది ఏముంది అనుకుంటారు గురువుగారు. గజేంద్రుడు తన ప్రయత్నం చేసి – స్వామీ! నా చేతిలో ఏమీ లేదు అని ప్రార్థించాక హరి చేసాడు ఆ పనిని. నీ ప్రయత్నం నీవు చేస్తుంటే వారి సహకారం పదింతలుగా (పది అడుగులుగా) అందుతుంది. గాలిలో దీపం పెట్టి దైవం చూసుకుంటాడు అని కాదు. ఉదయం అంతా నీవు చూసి, రాత్రికి ప్రమిదలో నూనె పోసి నీవు నిద్రకు ఉపక్రమిస్తే ఆ బాధ్యత ఆయన చూసుకుంటారు.

ఓ సందర్భంలో ఓ శిష్యుడు గురువుగారితో ‘ఆయన ఈ మధ్య కనిపించడం లేదండి’ అంటే, “అరే! అలా అనకు, డాక్టరు దగ్గరకు రోగం వస్తేనే కదా వెళతాం. కష్టాలలో ఉన్నపుడే కదా దైవం దగ్గరకు వచ్చేది” అంటూ, అలా తలచుకోకు. మన దగ్గరకు రాలేదంటే వాడు హాయిగా ఉన్నట్లే కదా! అందుకని మన దగ్గరకు రావాలని కోరుకోకు. మనకి ఒంట్లో బాగుంది, మనం డాక్టర్ దగ్గరకు ఎందుకు వెళతాం? షికారుకో, సినిమాకో పోతాం కానీ. వాడు చక్కగా వ్యాపారం చేసుకుంటున్నాడు, సంపాదించుకుంటున్నాడు. అంతకాలం దైవం దగ్గరకు రాడు. వచ్చినా అవి పెరిగేందుకే. భౌతిక లాలసతో సంపాదిస్తున్న నేను, జీవితానందం కోసం, చరితార్థత కోసం ఏం సంపాదిస్తున్నాను? ఇచ్చిన సంపదను సద్వినియోగపరచే వివేకం సంపాదించుకోగలిగానా అన్న ఆలోచన కలగాలి. అదే వ్యాపారంలో తేడా వస్తే బాబా అంటూ పరిగెడతాంగాని, ఇంత సంపాదించాను అంటూ వారి పాదాల చెంత పెట్టేందుకు ఎవరూ వెళ్ళరు. అంతా అయిపోయాక, మీరే దిక్కు, మీరే



## ఈ విషయాన్ని మాత్రం మనం ఎప్పుడూ మరచిపోకూడదు



మీరందరూ వచ్చారు చక్కగా, ప్రేమతో వచ్చారు. ఊరికినే గురువుగారి కోసం వచ్చాము, మేము ఉన్నాము, ఇంక మాకేంటి అనుకోకుండా, ఎందుకోసం వచ్చామో గుర్తుపెట్టుకోండి. దానికోసం వచ్చినవాళ్ళ సంగతి చెప్తున్నాను. దానికోసం మేము రాలేదండీ అంటే… అది వేరే విషయం. వచ్చినవాళ్ళ సంగతి చెప్తున్నా ఒక్కరున్నా. ఇద్దరున్నా మేము ఏం పొందుతున్నాము? ఏం సాధిస్తున్నాము? నాలో ఎంత మార్పు వచ్చింది? నాలో ఎంత పరిణతి వచ్చింది? నాలో ఎన్ని దుర్గుణాలు పోయాయి? నేను ఇంకా బాబాకు ఎంత దగ్గరయ్యాను? ఎప్పటికప్పుడు రోజూ తరచి చూసుకుంటూ ఉండండి. లేకపోతే వచ్చి ఉపయోగం లేదు. అది కాకపోతే మీరేదో ఉద్యోగాల కోసం వచ్చినవాళ్ళే. పేరుకి మాత్రం గురువుగారు అంతే. అంతేగా? అప్పుడు మీరు దేనికోసం వచ్చినా, ఏం చేస్తున్నా, ఏ ఉద్యోగం చేస్తున్నా, ఉద్యోగం లేకపోయినా, ఆ వచ్చిన పర్పస్ సర్వ్ అవుతుంది. లేకపోతే ఇన్ని రోజులున్నాము. ఇంతకాలం ఉన్నాము, మాకేం చేసారు బాబా అనే మాటలు రేపొద్దున్న మీకే కలుగుతాయి. బాబా ఏం చేసారని కాదు, అసలు మనం గుర్తించామా అని? మనం ఎక్కడ ఉన్నాం, ఎందుకోసం వచ్చాం. ఏం చేయడానికి వచ్చాం? ఎక్కడున్నా మనకు ఈ పర్పస్ ఇంపార్టెంట్. ఆ పర్పస్‌కు రావడం అనేది ఇంపార్టెంట్. దానికోసం రావడం It adds importance, a significance to it. అయినపుడు ఆ పర్పస్‌ని మర్చిపోకూడదు. ‘లక్ష్యశుద్ధి’ మన ప్రయోజనాన్ని ఎప్పుడూ గుర్తుపెట్టుకొని ఉండాలి. అప్పుడు మీకు ఆ ప్రయోజనమూ వస్తుంది. ఇంకా ఇంకా బాబాకు దగ్గరవుతారు. ఇంకా ఇంకా ఆయన అనుగ్రహం, ఆయన రక్షణ వస్తుంది. లేకపోతే రొటీన్ అయిపోతుంది. మెకానికల్ అయిపోతుంది. ఏదో వస్తున్నాము, చేస్తున్నాము, ద సో కాల్డ్ సాయిపథం ఆఫీసుకు పోతాం, ఏదో అక్కడ కూర్చొని కాసేపు టుక్, టుక్, టుక్ అని కంప్యూటర్ నాలుగుసార్లు ఇట్లా కొట్టుకొని ఇది చేసాం, అది చేసాం, అనుకుంటుంటాం. వెళ్ళిపోతుంటాం, అంతే. బాబా యాక్టివిటీ అనుకోవడం… అక్కడ కూర్చొని వాడిట్లా, వీడిట్లా, వీడు సరిగ్గా లేడు, వీడేం సాయిభక్తుడు, వాడిట్లా ఉన్నాడు, ఆఫీసులో వాడు నన్నిట్లా అన్నాడు, వీడిట్లా అన్నాడు… అని వీళ్ళ సంగతి కాసేపు మాట్లాడుకోవడం అయిపోయింది, ఒకరోజు అయిపోయింది. నెక్స్ట్ డే మళ్ళా అట్లాగే ఫాలో అవుతాం. నిన్న అలా జరిగినపుడు భిన్నంగా ఎందుకు జరగాలి? మళ్ళా అలాగే చేద్దాం. ప్రతిరోజూ గుర్తు పెట్టుకోండి. ఉదయం లేవగానే మనం ఎందుకొచ్చాం ఇక్కడకు? ఎక్కడున్నాం అసలు? ఎందుకోసం ఉన్నాం? ఏం సాధించడానికి ఉన్నాం? సాధిస్తున్నామా? అని తరచి చూసుకోండి.

– శ్రీబాబూజీ



అప్పటికి స్పెషల్ ఇంటర్వ్యూ అంటే ఏమిటో తెలియదు. గురువుగారితో ఏమి మాట్లాడాలో తెలియదు. అయితే, మేము మద్రాసులో బయలుదేరేటపుడు నా భార్య నాకు ఒక కండీషన్ పెట్టింది. ఏంటంటే, గురువుగారి దర్శనానికి అవకాశం వచ్చినపుడు, గురువుగారిని కలిసినపుడు **గురువుగారు ఫస్ట్ నా గురించి అడగాలి** అని చెప్పి పంపించింది. మరుసటిరోజు గురువుగారి దర్శనానికి వెళ్ళినపుడు నేను నమస్కారం చేసుకోగానే, **'ఆమె ఎక్కడుంది? చెన్నైలోనా?** అంటూ గురువుగారు ఫస్ట్ ఆమె గురించే అడిగారు. నా భార్య కోరిక కూడా తీరిపోయింది. దానిని కూడా పరిపూర్ణం చేసారు.

నేను ఆ దర్శన సమయంలో గురువుగారితో, "స్వామీ! మీ దయవలన అప్పులన్నీ తీరిపోయాయి. భోజనానికి, ఇంటి రెంట్‌కి సరిపడా డబ్బులున్నాయి. నాకు ఈ మెటీరియల్ వెల్త్ చాలు. కానీ నాకు భజన భాగ్యం మాత్రం మీరు ఇంకా ఇవ్వాలి. నాకు మీరు ఇచ్చినది చాలదు, భజన భాగ్యం మాత్రం నాకు ఇంకా మీరు ఎక్కువగా ఇవ్వండి" అని అడిగాను. బహుశా నా జీవితంలో ఆయనను అది దబాయించి అడిగింది ఇదే కావచ్చు. త్యాగరాజు ఒక కృతిలో వ్రాశాడు 'భజన భాగ్యం' అని. ఈ మెటీరియల్ వెల్త్ చాలు. ఇక వద్దు. భజన భాగ్యం మాత్రం ఎక్కువగా ఇవ్వండి అని నేను అడిగిన దానికి నాకు అది ఇప్పటికీ గురువుగారు ఇస్తూనే ఉన్నారు. ఎందుకంటే గురువుగారిని అడిగిన ఇరవై సం॥ల తర్వాత ఈ మధ్య నామం చెబుతున్నపుడు ఒకరు వచ్చి, మీరు గత సంవత్సరాల కంటే ఇపుడు ఇంకా బాగా భజన చెబుతున్నారు అని అన్నారు. అందువలన ఇప్పటికీ కూడా గురువుగారు ప్రసాదించిన ఆ భాగ్యంతోనే చెబుతున్నాను. ఒకరోజు గురువుగారు గురుబంధువులతో అన్నారట, "ఎందరెందరో ఎన్నెన్నో కోరికలు అడిగారయ్యా, కానీ ఎవరూ సప్తాహం గురించి అడగలేదు, ఆయన భజన సప్తాహం కావాలని అడిగాడు" అని అన్నారట. నేను గురువుగారిని దర్శనసమయంలో ఒకసారి సప్తాహం గురించి అడగటం జరిగింది. నా గురించి గురువుగారు చెప్పిన మాటలు నాకు తర్వాత కొన్ని రోజులకు తెలిసాయి. మొదటిసారిగా నేను సప్తాహం గురించి గురువుగారిని అడిగితే గురువుగారు శాంక్షన్ చేసారు. అలా గురువుగారి సమక్షంలో 2002 గురుపౌర్ణమికి మొదటిసారి శిరిడీలో నామసప్తాహం నిర్విఘ్నంగా జరిగింది. ఆ సప్తాహం జరిగినంత కాలం గురువుగారు ప్రతీరోజు ఉదయం, సాయంత్రం రెండుసార్లు దర్శనం ఇచ్చారు. భజన అనేది గురువుగారికి చాలా ఇష్టమైన పని.

**– నామం జగన్మోహనరెడ్డి**





ఏదైనా చేయాలి అంటుంటారు. అయినా సరే గురువు చేస్తారు. **"చేయడం"** అన్నదే వారిలో ఉంది కనుక చేస్తారు. వారి సాన్నిహిత్యం ద్వారా గమనించుకోవలసినది ఇది. అలా కాక వారి చిత్రపటం పెట్టుకొని నమస్కారం పెట్టి దండేసి, వారి పాదాల చెంత, తలమీద నాలుగు పువ్వులు ఉంచి, మన తలమీద నాలుగు అక్షింతలు ఆయనే వేసినట్లుగా చల్లుకోవడం కాదు. అలా అనుకోవడం కాక, వారు చేసినట్లు, చెప్పినట్లు చేయడమే ఆరాధన. మనం వారి పని చేస్తే, మనం వారికి నచ్చేలా తయారుకాగలం. **'వారి పని'** అంటే ఏమిటి? **'లోకంలో జీవించడమే'** గురువుగారి పని. ఆ జీవించడం అనేది గురువుగారి మార్గానికి అనుగుణంగా జీవిస్తున్నామా అన్నదే ముఖ్యం. అవతలి వారి పట్ల ప్రేమగా ఉంటున్నామా? లేదా? మనసులో ఎవరిపట్ల అయినా చెడుభావనలు లేవు కదా, అవతలి వారు నచ్చకపోవడం లేదుకదా! శత్రుభావన లేదు కదా! ఇలా కానప్పుడు మనం గురువుగారి పథంలో లేనట్లే. సమయం లేదు అనుకుంటూ ఇతరులకు ఉపయోగపడ లేకపోతున్నాం అంటే **'వారి'** పథంలో లేనట్లే. ఆలోచన తీరు అలా ఉండాలి.

మాస్టరుగారు (ఎక్కిరాల కృష్ణమాచార్యగారు) – మధ్యాహ్న భోజనం అయ్యాక మేడమీద విశ్రాంతి తీసుకోక మందుల పెట్టె ప్రక్కన బల్లపై పడుకునేవారు. ఎందుకు అంటే వారి సమాధానం, "మేడమీద ఉంటే గురువుగారు విశ్రాంతి తీసుకుంటున్నారు కదా అని వచ్చినవారు వెళ్ళిపోవచ్చు. అదే క్రింద ఉంటే, ఉన్నారు కదా అని వస్తారు" అన్న సమాధానం. ఇది వారి అనుయాయులకు నేర్పాలనుకున్న సంస్కారం, ఆలోచనా తీరు, నేర్చుకోవాలనే దృక్పథం ఉన్నవారు నేర్చుకునే తీరు తెన్నులు. సత్సంగానికి పోతే ఆలోచన, ప్రవర్తన, ఆచరణ మారాలి అంటారు శ్రీబాబూజీ. సాటివారిని, సాయిపంపినవారుగా అనుభవించి, జీవించిన సద్గురుచంద్రులు శ్రీబాబూజీ. మనలోనూ అదేభావం నిలవడం అవసరం కదా! నిజానికి మనకు ఏది అవసరమో, ఏది శ్రేయమో తెలియదు. పిల్లవాడికి తల్లిలా, మనల్ని కాచే దేవుడో లేక, ఆ దైవానికి వ్యక్తరూపంగా గురువో మనతో ఉన్నాడన్న నమ్మిక కలగడం అంత తేలికేమీ కాదు. ఆ నమ్మకం కలగడం కూడా వారి దయే, కృపే. అదే గురుకృప.

**గురు మధ్యే స్థితం విశ్వం విశ్వమధ్యే స్థితో గురుః ।**
**గురుర్విశ్వం నచాన్యోస్తి తస్మైశ్రీ గురవే నమః ॥**

గురునియందు విశాలవిశ్వం ఉంది. ఈ విశ్వమంతా గురువే ఉన్నాడు. గురువుకు అన్యముగా



ఏదియు లేదు. అట్టి గురువునకు నమస్కారం. విశాలవిశ్వమూ గురుస్వరూపమని, అవగతం చేసుకోవాలి. అప్పుడు సాయి విశ్వాత్మ స్వరూపం అర్థమవుతుంది.

విశ్వమంతా నిండినవారు ఈ చిన్న జ్వరాలు తగ్గించడానికి ఇక్కడకు రావాలా! దీనికై వారి దివ్య ప్రణాళికను ఆపాలా! వారి చేతులు చాలా పొడవైనవి (నా చర్యలు అగాధాలు–శ్రీసాయి. కొలిమిలో పడబోతున్న బిడ్డను మసీదులోని ధునిలో చేయిపెట్టి రక్షించిన వైనం). వారు అక్కడ ఉండి ఇక్కడ బాగుచేయలేకపోతే కదా! ఇక్కడకు రావలసింది. వారు సంకల్పిస్తే చాలు. అందరూ స్వస్థులవుతారు. వారు ఇక్కడ లేకపోవడం, ప్రత్యేకంగా రావడం అనేది లేదు. (ఇవాన్‌గారి అనుభవం–సాయిపథం) వారు సర్వత్రా నిండియున్నారు. మేఘాలు విచ్చుకున్నాయి. తుపాను వాతావరణం పోయి ప్రకృతి ప్రశాంతమైంది. వారి చర్యలతో, మాటలతో, చూపులతో, స్పర్శతో మనలోని సందేహాలన్నీ తీరి, మనలను ఆవరించిన అనుమాన మేఘాలు విడిపోయాయి. (మేఘాలు కమ్ముకొని ఉన్నాయి, ఐదు నిమిషాలలో ఆకాశం నిర్మలమవుతుంది. ఖాపర్డే భార్య – బిడ్డ – ప్లేగు వృత్తాంతం).

మహాత్ముల సన్నిధి, సాన్నిధ్యాలు ఎంతో పవిత్రమైనవి. వారి జీవనవిధానం విలువలతో కూడినట్టిది. పరస్పర సంబంధాలు, ప్రకృతితో పరస్పరత్వం వారి సన్నిధి–జీవనగమ్యమైన భగవంతునితో అనుసంధానం చేసుకోవడమన్న లక్ష్యానికి ఉపకరణాలు. మన సంబంధ బాంధవ్యాలు పవిత్రమైన జీవనానికి దోహదం చేయాలి. అప్పుడే అవి అనుబంధాలు. గురుశిష్య సంబంధం–దీనికి **'ఆది'** అనేది లేదు కాబట్టి **'అంతం'** అనేది ఉండే ప్రశ్నే లేదు. ఎన్ని జన్మలైనా విడువక కొనసాగే సంబంధమది. కరుణానుబంధమిది. దీంట్లో తండ్రి–తనయుడు, తల్లి–బిడ్డ, ప్రేయసి–ప్రియుడు ఇలా అన్ని సంబంధాలు కలగలసి ఉంటాయి. ఆధునిక కాలంలో గురుభక్తికి ప్రతీక – శ్రీబాబూజీ. వారి ఉచ్ఛ్వాసనిశ్వాసలు శ్రీసాయే.

గృహస్థాశ్రమంలో ఉంటూ ఈ దివ్యపురుషులు, పురుషోత్తములు వారి ఆచరణలో చూపి, మనకందించిన పథంలో నడుస్తూ మన అంతరంగిక స్ఫూర్తిని, భౌతిక జీవనాన్ని సుసంపన్నం చేసుకుందాం. అంతరంగిక శక్తులను (సంపదను) పెంచుకోవడానికి ఎంతో సహజమైన, సులభమైన విధానాన్ని మనకు అందించారు రాచబాటగా గురుదేవులు. ఈ పరిణితి, పరివర్తనలే పూర్ణమై మనకు శాశ్వతానందాన్ని ఇస్తాయి.

**– గురుకృప**



## సద్గురు సమ్మోహనం - సాయినామ జగన్మోహనం



ఒకసారి గురువుగారు తిరువణ్ణామలైలో దర్శనం ఇస్తున్నారు అని తెలిసింది. మేము ఎప్పుడూ తిరువణ్ణామలై వెళ్ళలేదు. గురువుగారు అక్కడ దర్శనం ఇస్తున్నారు అని తెలియగానే, నేను నా ఫ్రెండ్ కూడా గురువుగారిని దర్శించుకుందామని బయలుదేరి తిరువణ్ణామలైలో గురువుగారి ఇంటివద్దకు చేరుకున్నాం. అక్కడకు వెళ్ళగానే మమ్మల్ని చూసిన ద్వారకానాథ్‌రెడ్డిగారు మీరు పర్మిషన్ తీసుకొని వచ్చారా? అని అడిగారు. ఇక్కడ గురువుగారి దర్శనానికి పర్మిషన్ కావాలి అని మాకు తెలియదండి, మేము వచ్చేసాము అన్నాము. అలా అయితే మీకు దర్శనం లేదు అని చెప్పి, ఆయన వెళ్ళిపోయారు. ఇప్పుడు ఏం చేయాలి అని ఆలోచిస్తున్న సమయంలో నారాయణరావుగారు కనిపించారు. ఆయనతో నాకు కొద్దిగా పరిచయం ఉండటం వలన వెళ్ళి, "సార్, మాకు గురువుగారి దర్శనానికి పర్మిషన్ తీసుకుని రావాలని తెలియదు. అందువలన ఇక్కడకు వచ్చేసాము. గురువుగారు దర్శనం ఇస్తానంటే ఉంటాము, లేకపోతే గిరిప్రదక్షిణ చేసుకొని వేకువఝామున తిరిగి మద్రాసుకి వెళ్ళిపోతాం. కొద్దిగా గురువుగారిని కనుక్కొని మాకు విషయం చెప్పండి అని చెప్పాం. మేము గిరిప్రదక్షిణ 10 గంటలకి ప్రారంభిస్తాం, ఈలోపు మాకు ఏ విషయమూ చెబితే మేము గిరిప్రదక్షిణ పూర్తి చేసుకొని మద్రాసుకి వెళ్ళిపోతాం అని చెప్పాం. ఆ విధంగానే 10 గంటల వరకు చూసి, మాకు ఎటువంటి సమాచారము రాకపోవడంతో గురువుగారి దర్శనం ఇక ఉండదు అని నిరాశపడి, గిరిప్రదక్షిణకు బయలుదేరాం. రాత్రి 1.30 గంటల సమయంలో గిరిప్రదక్షిణ చేస్తూ ఉండగా ఒక కారు మా ముందుకు వచ్చి నిలిచింది. ఎవరన్నా దొంగలేమో, మేము ఇద్దరమే ఉన్నాం అనుకుంటూ చూస్తే ఆ కారులోంచి నారాయణరావుగారు, ద్వారకానాథ్‌రెడ్డిగారు దిగారు. వారు కారుదిగి మా దగ్గరకు వచ్చి, 'గురువుగారు మీకు రేపు దర్శనం ఇస్తామని చెప్పమన్నారు. ఇపుడు మీకు ఈ విషయం చెప్పకపోతే మీరు 4 గంటలకల్లా తిరిగి మద్రాసుకి వెళ్ళిపోతారు కదా, అందుకని మిమ్మల్ని వెతుక్కుంటూ రావలసి వచ్చింది" అని చెప్పారు. వాళ్ళిద్దరు కారు వేసుకొని గిరిప్రదక్షిణలో అంతా వెతుక్కుంటూ వచ్చి, 10 కి.మీ. తరువాత మమ్మల్ని కలుసుకున్నారు. ఇది చిన్న సంఘటన అయినా చాలా ప్రత్యేకమైనది.

మరుసటి రోజు అందరితోపాటు గురువుగారు మాకు కూడా దర్శనం ఇచ్చారు. దర్శనం అయిన తరువాత వచ్చి మిమ్మల్ని గురువుగారు స్పెషల్ ఇంటర్వ్యూకి రమ్మన్నారు అని చెప్పారు. నాకు



మన సుఖదుఃఖాల కంటే మించి, "నాకు మీరు కావాలి. మీరు నరకంలో ఉంటే నేనూ నరకానికే వచ్చి ఉంటా. మీరు ఉన్నదేదో అదే నాకు కావాలి" అనేటువంటి ప్రేమ తర్వాత పెరుగుతుంది.

ముందు ఇది. ముందు దుఃఖం వచ్చింది, బాధపడతాం, ఏడుస్తాం. బాబా! ఈ దుఃఖాన్ని తీర్చు అని అడుగుతాం. సంతోషం వచ్చింది, బాబా తీర్చారు అని అనుకుంటాం. ఇంకా ఆయనపట్ల ప్రేమను పెంచుకుంటాం. పెంచుకున్న ప్రేమను వ్యక్తం చేయడానికి ప్రయత్నం చేస్తాం. ఇదే అధారపడటం అంటే! ఆధారపడటం అంటే మనం అనుకుంటున్నట్లు ఏమీ చెయ్యకుండా కూర్చోవడమని కాదు. ఏమీ చెయ్యకుండా మనం కూర్చోలేము. మనం చేసేటువంటి ఈ ప్రయత్నం కూడానూ ఈ ఆధారపడటంలో ఒక ఎక్స్‌ప్రెషన్ క్రిందనే ఉంటుంది. అక్కడ నుంచి ఇక్కడిదాకా వచ్చారు సత్సంగం వినడానికి, ప్రయత్నం కాదా ఇది? హూఁ, మనం ఎందుకు పోవాలి? ఇక్కడే కూర్చుంటే సత్సంగం అవుతుంది అని అనుకున్నారా? అక్కడ నుంచి ఇక్కడకు రావడమనేటువంటిది ప్రయత్నమే అయినట్లయితే, ఈ ప్రయత్నం మీ యొక్క ప్రేమకు వ్యక్తీకరణేగా! నాకోసం పరిగెత్తుకుంటూ వచ్చారు.

ఒకరకంగా చూస్తే అది ప్రయత్నంలాగా ఉండదు. నాపట్ల మీకు ఉండేటువంటి ప్రేమను వ్యక్తీకరించుకునే రూపంలాగా ఉంది. కానీ ప్రయత్నమే అది. మిగతా మన ప్రయత్నాలు అన్నీ కూడా అదే రకంగా ఉండాలి. అప్పుడు ఈ క్లాష్ పోతుంది. చాలామందికి ఉండేటువంటి సందేహం... మనం ప్రయత్నం చేయాలా? మనం ఎందుకు చేయాలి? అంతా బాబానే కదా నడిపించేది. అంతా బాబానే కదా చేయిస్తున్నారు? ఈ మెట్టవేదాంతం అంతా స్టార్ట్ చేస్తారు. ఈ మెట్టవేదాంతానికి ఇక్కడ చోటు లేదు. కాబట్టి ఊరికినే ఈ పదాలు వాడకండి. బాబా నాతో ఇలా మాట్లాడించారు, బాబా నాతో అలా చేయించారు, బాబా నన్ను తిరువణ్ణామలై దాకా రప్పించుకున్నారు, నేను నిజానికి ఎల్లుండి వెళ్ళాలి, రేపే పంపిస్తున్నారు. సత్సంగానికి రానివ్వకుండా చేసారు. ఆయన గురించి ఆలోచించకుండా చేసారు. ఇటువంటి మాటలు వద్దు.

మనం చేస్తున్నామనేదే మన అనుభవం అయినపుడు మనం చేస్తున్నామనే అనుభవాన్నే మాట్లాడండి. నేను కూడా ఎప్పుడూ ఎవ్వరికీ చెప్పలేదు. బాబా నాతో ఇలా చెప్పించారు. బాబా నాతో మాట్లాడించారు అని! నాకు మాట్లాడాలనిపించింది, మాట్లాడుతున్నాను. నాకు తోచిన పరిష్కారం ఉంటే చెప్తాను. నాకు తోచేట్టు చేసేది బాబా అయితే అది వేరే విషయం. కానీ మనం అలా మాట్లాడుకుంటుంటాం. ఎప్పుడూ మన అనుభవాన్ని అనుభవంగా చెప్పడం నేర్చుకోండి. ఈ మెట్టవేదాంతాలొద్దు. –శ్రీబాబూజీ



## ఆనంద స్వరూపుని ఆరాధన - ఆలోచన



చాలా రోజుల తరవాత శిరిడీ వచ్చాను. వచ్చేటప్పుడు ఆ మరుసటి రోజే తిరిగి వచ్చేయ్యాలి అనుకున్నాను. తీరా వచ్చాక ఉండాలనిపించి ఇక్కడే మరికొన్ని రోజులు ఉన్నాను. ఎన్నో రోజుల తరవాత వచ్చాను కదా! శిరిడీ చాలా బాగుందనిపించింది. ఆశ్చర్యానందాలను కలిగించడంలో ఇప్పుడే చూస్తున్నామేమో అనిపించే తెలియని సరిక్రొత్త ప్రదేశంగా! మధుర జ్ఞాపకాలను మదికి తేవడంలో ఎంతో పరిచయమున్న బాగా తెలిసిన ప్రదేశంగా! ఇలా తెలిసీ తెలియని మేలు కలయికతో మదిని నింపి, మొత్తానికి శిరిడీ చాలా బాగుంది. శిరిడీలో ఎక్కడ ఉన్నా మనల్ని అమితంగా ఆకర్షించే బాబా మరియు మందిర ప్రాంగణం, చుట్టూ చక్కటి వాతావరణం, వేకువ ఝామున లేస్తూనే ప్రశాంతంగా వినిపించే భూపాలీ మరియు కాకడ ఆరతి, మనం శిరిడీ ఎందుకొచ్చాం? ఎలా గడపాలి? అని మనల్ని ఎప్పటికప్పుడు జాగరూకులను చేసే గురుదేవుల సన్నిధానం మరియు అక్కడి ఉదయం/సాయంత్రం సత్సంగాలు, ఎక్కడ విన్నా బాబాను ప్రేమగా కీర్తిస్తూ, స్తుతిస్తూ వినబడే హిందీ/మరాఠీ పాటలు, ఎటు చూసినా శిరిడీకి బాబా కోసమే వచ్చి కనబడుతున్న ఎంతో మంది భక్తజనం, సన్నిధానం నుండి బాబా మందిరానికి అటు ఇటు కాసేపు పచార్లు, శిరిడీ లోకల్ టీ, శిరిడీ స్పెషల్ తినుబండారాలు, పొద్దున్నే స్వామీ మద్రాసు హోటల్ ఫిల్టర్ కాఫీ, ఇలా ఎన్నో మనసుకు నచ్చిన అంశాలు... మరీ ముఖ్యంగా నాకు ఎంతో ఇష్టుడైన స్నేహితుడు మందిర ప్రాంగణంలో కనిపించాడు. ఆప్యాయంగా పలకరించాడు. క్షేమ సమాచారాలు ఇరువురం తెలియపరచుకున్నాం. ఇంకేముంది హాయిగా చెట్టాపట్టాలేసుకుని మందిర ప్రాంగణమంతా కలియ తిరిగాం. జనసమూహం కూడా అట్టే లేదు. కాబట్టి గుర్తుపట్టి పలకరించే వాళ్ళూ తక్కువే, బాబా యొక్క అపర భక్త శిఖామణుల అపూర్వ కలయికలా ఫీల్ అయిపోయి, ఆదమరిచి ప్రపంచాన్ని అవతలికి చుట్టచుట్టి పారేసామనుకుని, మా గొడవేదో మాదిలాగా సాగిపోతోంది మా వ్యవహారం.

ఆ పక్కరోజుకి మమ్మల్ని ఇద్దరినీ పలకరిస్తూ మరో గురుబంధువు కనిపించాడు మందిర ప్రాంగణంలో. ఒకరినొకరు కుశల ప్రశ్నలడుగుతూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ నెమ్మదిగా కొంచెం సేపటికి అటు పక్కగా ఉన్న టీ కొట్టుకు చేరాము. మాట్లాడుకుంటూ కొన్ని టీలు తాగాము, ఇంకా మా మాటలు మిగిలి ఉండటంతో ఆ పక్కనే ఉన్న hotelకి వెళ్ళి కూర్చున్నాము. మొదట కుశల ప్రశ్నలు, తరవాత తోచిన లోకాభిరామాయణం, ఇంకొంచెం సేపు వాళ్ళట్లా, వీళ్ళిట్లా అంటూ రహస్యాల చిట్టా, ఇంకొంచెం సేపు అది మంచి ఇది చెడు అంటూ నీతి సూక్తావళి, ప్రపంచం తీరు



మనుషుల తీరు పట్ల అసంతృప్తి, విచారం, అవి ఇవి మాట్లాడుతూ ఉంటే, అటు orders అవ్వవూ ఇటు మా మాటలూ అవ్వవు. వాస్తవానికి ఆ గురుబంధువు నాకన్నా నా స్నేహితునికి బాగా పరిచయం, మొట్టమొదటిసారి శిరిడీ వచ్చాడట, చాలా exicitingగా మాట్లాడుతున్నాడు శిరిడీ గురించి. ఏది ఏమైనా కొంతసేపటికి ఆ మాటలు నాకు బోర్ కొట్టాయి. అంతేకదా! వాగడానికి అలవాటు పడ్డ నోరు కాసేపన్నా మూసుకోవడమే కష్టం, మరీ నోరెత్తకుండా వేరే వాళ్ళు చెప్పేది మొత్తం వినాలంటే ఎంత కష్టం. అందులోనూ మొదటిసారి వచ్చాడట శిరిడీ, ఇంకేముంది కలగజేసుకోనయినా సరే శిరిడీ గురించి మనకు ఎంత తెలుసో అతనికి ప్రదర్శించడానికి, మనమెంత సీనియర్స్ అని అతనికి చెప్పడానికి నా మనస్సు ఉవ్విళ్ళూరుతోంది. నేనేదో మాట్లాడబోతుండగా, ఎవరో పిలిచినట్లు అతనికేదో విషయం గుర్తొచ్చి సాయంత్రం కలుద్దామని చెబుతూ మా దగ్గర సెలవు తీసుకుని అక్కడి నుండి నిష్క్రమించాడు. సరే సాయంత్రం కలిసినప్పుడు ఎలా అయినా మాట్లాడదాంలే అని మేమూ వెళ్ళిపోయాం అక్కడి నుండి.

నేను మాత్రం అతను మళ్ళీ ఎప్పుడు కలుస్తాడా! అని చిన్న ఆతృత. నాకు తెలిసిన ఎన్నో గొప్ప విషయాలు అతనికి కూడా చెప్పి అతన్ని ఎడ్యుకేట్ చేయాలనేది సత్సంకల్పంగా అభివర్ణించుకునే మనస్సుతో wait చేస్తున్నాను. ఆ waitingలో నా లోపల తెలియనిదేదో satisfy అవుతోంది మొత్తానికి. అనుకున్నట్లుగానే రాత్రి రానే వచ్చింది. చెప్పినట్లుగానే అతను మమ్మల్ని కలిశాడు. ముగ్గురం కలిసి dinnerతో పాటు కాసేపు కబుర్లూ కాకరకాయలూ భోంచేస్తున్నాం. నేనిక అదను కోసం చూస్తున్న టైములో అతనికి బాబాతో గల అనుభవాలను చెప్పడం మొదలుపెట్టాడు. ఆ రోజే ఉదయం మందిరంలో జరిగిన సంఘటన, కొన్ని రోజుల క్రితం జరిగిన అనుభవాలన్నీ చెబుతున్నాడు. ఏదో చెప్పడానికి ఆయుత్తమౌతున్న నేను అతను చెప్పేది వింటూ అలా ఉండిపోయాను. అంత ముగ్ధమయ్యేలా చెప్పాడు అతని అనుభవాలని. అతను చెప్పడం అయిపోయాక మీకేమన్నా అనుభవాలుంటే చెప్పండి అని మమ్మల్ని అడిగాడు. అనుభవాలంటే ఏమి చెప్పాలబ్బా అని వెంటనే నేను కొంత సందిగ్ధంలో పడ్డాను. ఏవేవో గొప్ప గొప్ప విషయాలుగా నేను అనుకునేవి, ఆచరణకు నోచుకోని అందమైన మాటలు, మరీ ముఖ్యంగా ఎదుటివాడికి ఏమీ తెలియదనుకుని చెప్పే మాటలు దంచికొట్టడం బాగా తెలుసు, అదో తుత్తి. మరి అనుభవాలు అంటే ఏమి చెప్పాలని తటపటాయిస్తుండగా, నా స్నేహితుడు అందుకుని, తనకు కూడా ఈ మధ్య జరిగిన కొన్ని అనుభవాలను, ఆ రోజు బాబా దర్శనంలో జరిగిన విషయాలు చెప్పడం మొదలుపెట్టాడు. హమ్మయ్య అనుకున్నా కాసేపటికి. నా స్నేహితుడు చెప్పడం అయిపోయాక ఇక నా వంతు వచ్చింది, నన్నూ





చేసేటపుడు ఖచ్చితంగా మీ లోపల గురువుగారికి ఏది ఇష్టమో, ఏది ఇష్టంలేదో అని చెబుతూ ఉంటుంది. ఒకవేళ తప్పు అని అనిపిస్తే అది ఆడికి వదిలెయ్యండి. అంతేకాని మొండిగా చేసెయ్యకండి. కాబట్టి సరిచేసుకోవాల్సిన తప్పొప్పులైనా, పాటించవలసిన ఆదర్శాలైనా, విలువలైనా, నియమాలైనా సాయిపథం అయినా, ఏదైనా మనలోపల ఉంటూ ఎప్పుడు గురువుగారు చెబుతూనే ఉన్నారు. అది మనం ఆలకిస్తున్నామా? అలవాటుగా వదిలించుకుని, పట్టించుకోకుండా మనదైన జీవితంలో సాగిపోతున్నామా? గురువుగారు ఎన్నోసార్లు చాలా ఇష్టంగా చెప్పినమాట, "బయటవారికన్నా మీరు ఏ రకంగా భిన్నం, ఏ రకంగా విశిష్టం? మిమ్మల్ని చూసి, అబ్బా వీళ్ళు సాయిపథం వాళ్ళురా, వీళ్ళ పద్ధతే పద్ధతి అని అనగలిగి ఉండాలి అంతే" అన్నారు. కాబట్టి మనలోనూ అందరిలోనూ కొలువైయున్న ఆ సాయినాథుడు మనకు ఏమి చెబుతున్నారో జాగ్రత్తగా లోపల నుండి చూసుకుంటూ, బయట నుండి వీళ్ళు సాయిపథం వాళ్ళురా అని సగర్వంగా, విశిష్టంగా అనిపించుకునే విధంగా జీవనాన్ని మలుచుకుంటూ సాగిపోవాలని ఈ ఆరాధనోత్సవాల శుభసమయం మనందరికీ మంచి తరుణమని ఆశించి ఈ అంశాలన్నీ హృదయపూర్వకంగా తలచుకుంటున్నాము, పంచుకుంటున్నాను. మన జీవితం వారి అడుగుజాడల్లో నిత్య ఆరాధనామయం కావాలని ఆ సాయినాథుని ప్రార్థిస్తూ... **– గురుకృప కోసం ఫణి, చెన్నై**

## బాబాను నిశ్చలంగా ఆశ్రయించడం అంటే ఏంటి?

ఆధారపడటం అంటే, మన సంతోషానికి, మన దుఃఖానికి, మన కోరికలకి, మన సమస్యలకి అన్నిటికీ కూడానూ బాబానే, ఆయనే చెయ్యాలి. సంతోషం వస్తే ఆయన ఇచ్చినట్లవుతుంది. దుఃఖం వస్తే నీకు ఫలానా సమస్య వచ్చింది. నాకీ దుఃఖం ఉంది, మీరే తీర్చాలి అని మళ్లా ఆయన్ని అడగటం. అదీ ఆధారపడటం అంటే. మన నిజజీవితానికి నిజమైనటువంటి బేసిస్ ఏంటి? మన సుఖదుఃఖాలే! ఈ సుఖఃదుఖాలకు నిజమైన ఆధారం ఆయనేను, బేస్ ఆయనేనూ. ఆయన్ని ఆధారం చేసుకునే ఉంటాయి రెండూ కూడా! అదీ నిజంగా ఆధారపడటం అంటే. మనకు ఆయనపట్ల ఉండేటువంటి ప్రేమ పెరిగినపుడు, "సుఖంగా ఉండేటువంటి వాటికి మాత్రమే వస్తాను, మీరు స్వర్గం ఇస్తే, ఆ స్వర్గంలో మీతోపాటు నేనూ ఉంటాను..." అని ఉండదు. బాబా ఎంత ఇంపార్టెంట్ అవుతారంటే,



గొప్ప ఆదర్శం మనకు ఆచరణ సాధ్యమా? ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. కానీ ఒక్క మాటలో చెప్పాలంటే, గురువుగారికి ఇష్టమైనది చేయకుండా ఉండలేకపోవడం, వారికి ఇష్టం లేనిది చేయలేకపోవడం ఇదేనా మొత్తం సాయిపథంలో గొప్ప ఆదర్శం అంటే. ఏమో ఆలోచనలకు అందడం లేదు.

కానీ నన్ను ప్రశ్న వేసినతనికి వీటిల్లో ఒక్క విషయమైనా నేనెందుకు చెప్పలేకపోయాను? సమయానికి గుర్తుకు రాకా? కానేకాదు అసలు పైన ప్రస్తుతించిన వాటిల్లో ఎన్ని విషయాలు నాకు కొంచెమైనా అర్థమయ్యాయి? అర్థం చేసుకోవడంలో ఆమడ దూరం – ఆచరణలో అంతులేని అలసత్వంగా ఉంది నా జీవితం. నా జీవితంలో అసలు సాయిపథం వలన నేనేమైనా ప్రభావం అవ్వగలిగానా? నాకు సాయిపథం అంటే ఏమైనా గౌరవం, విలువ, ప్రేమ ఉన్నాయా? ఆ ఆదర్శాలతో జీవితమంతా నిబద్ధతతో సాగుతున్నానా? లేక మిగతా అన్నీ విషయాలు యాంత్రికంగా తయారైనట్లు, ఇక్కడ కూడా ఇది యాంత్రికమైపోయిందా? అందుకే అందమైన గొప్ప గొప్ప మాటలు చెబుతూ చేతలు శూన్యం అవడం వలన మొత్తం జీవితమే యాంత్రికమయ్యిందా? గురువుగారు అనే ప్రేమ స్వరూపం, అటువంటి భావోద్వేగం, నాకు అలవాటుగా, యాంత్రికంగా అయిపోయిందా? అందుకే ఆ గురుబంధువు అడిగినప్పుడు, సాయిపథం అంటే ఇది అని ఒక్క మాట కూడా పెగల్లేదా?

చివరిగా ఒక్క ఆలోచన. ఎక్కడో నాలో లోపం కనిపించింది. అవ్యాజంగా ఆ సాయినాథుని ప్రేమను ఎంతో పొందిన మనం, వారి నుండి పొందిన ప్రేమను అనుభవించడానికే, వ్యక్తపరచడానికే మన జీవితం యావత్తూ మిగిలి ఉంది. గురువు నుండి పొందిన ప్రేమను వ్యక్తపరచడానికి తప్ప మరే ఇతర విషయాలకు ఈ జీవితం అర్థవంతంగా అనిపించలేదు. గురువు యొక్క ప్రేమకు తప్ప మరే ఇతర విషయాలకు స్పందించడకుండా ఇలా ఆనందంగా బ్రతకడమే నిజమైన జీవితం అని అనిపించింది. ఇదే వారిని అనుసరించడం అనిపించింది.

పైన ప్రస్తావించిన విధంగా సాయిపథంలో అన్ని ఆంక్షలు, నిబంధనలూ, కట్టుబాట్లు ఉన్నాయా? ఒక మనిషి గురించి చెప్పడం అంటే ఆ వ్యక్తి గురించి అందరికీ అర్థమయ్యే ఊరు, పేరు, ఒడ్డు, పొడుగు చెప్పి ముగిస్తారా? లేక ఆ వ్యక్తి ప్రతి అవయవాన్ని, అందులోని అణువులను, పరమాణువులను కూడా వివరిస్తారా? అలాగే ఈ ఆదర్శాలు, నియమాలు, పద్ధతులూ ఏ సందర్భం అవసరం లేకుండా పుట్టినవి కావు. అందుకే అన్ని విడివిడిగా చాలా అనిపించవచ్చు. కానీ సూత్రప్రాయంగా చూస్తే... గురువుగారు అన్నారు ఒకసారి, మీ గురువు మీ బాబా మీ లోపలే ఉన్నారు. ఒకసారి మీరు ఏదన్నా





చెప్పమని అడిగాడతను. ఇక తప్పక అలా సందిగ్ధంలో వెనకాముందూ ఆడుతూ, చాలా టైం తీసుకుని మొత్తానికి క్రితం రోజు రాత్రి గురువుగారు నా కలలో వచ్చిన విషయాన్ని చాలా ముక్తసరిగా చెప్పాను. గురుదేవులు కలలో వచ్చిన విషయం నాకు ఎంతో సంతోషమే అయినా, అక్కడ వాళ్ళిద్దరూ పంచుకున్న అనుభవాలు ఆనందంగా విన్న తరవాత నాకు ఏదో తెలియని సందిగ్ధత, ఆ కలను అనుభవంలాగా చెప్పడానికి. కానీ ఆ కల విన్న వాళ్ళిద్దరూ మాత్రం ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఇంతలో చాలా సమయమైందని గమనించి అక్కడ నుండి నిష్క్రమించాము ముగ్గురం.

తిరిగి roomకు వచ్చాక, అసలేమి జరిగిందో నాకు అర్థం కాలేదు కాసేపు. నేనేదో అతనికి చాలా చెబుదాం అని ఎంతో ఆతృతగా ఎదురు చూసి మరీ వెళితే, అసలు ఏం చెప్పాలో తెలియక తడబడాల్సిన పరిస్థితి వచ్చిందేంటీ, నాకేమీ అర్థం కాలేదు. అంతకన్నా ముఖ్యంగా అతను బాబా దగ్గర మీ అనుభవాలు ఏంటి? అని అడిగి, నాలో ఎన్నో ప్రశ్నలను తట్టి లేపాడు. ఇంతకీ అనుభవం అంటే ఏమిటి అసలు? తెలియని విషయమేదో సరికొత్తగా అవగతమవడమా లేదా పొందిన అనుభవం తాలూకు ప్రభావం మన అంతరంగంపై ఉండాలా? మన జీవనశైలినీ, గమనాన్ని, జీవన ప్రమాణాలను ఎంతోకొంత ప్రభావం చేయాలా? అనుభవంతో మునుపున్న ఆలోచనా పంథా స్వల్పంగానైనా మార్పు చెందాలా? మనలో గురుదేవులు రగిల్చిన, రగిలిస్తున్న ప్రేమే నిజమైన అనుభవమా? ఏమీ అర్థం కాలేదు. పోనీ అనుభవమంటే ఏంటో అర్థం కాకపోయినా, అనుభవాలు చెప్పమని ఎవరన్నా అడిగితే ఇలా తడబడకుండా ఏమి చెప్పాలి? అర్థవంతంగా భావోద్వేగాలతో నిండి భావనాభరితంగా, ప్రేమాస్పద చందంగా, ఆనందంగా చెప్పుకోవడానికి నాకు ఏ అనుభవాలు లేవా? నా అంతరంగపు ఆలోచనా పొరల్లోని అంగుళం అంగుళం కొలిచి చూశాను. మదిలో ఇరుకిరుగ్గా కుప్పలకొద్దీ పేరుకుపోయిన నిస్సారమయిన ఆలోచనా స్రవంతులనూ, ఆ ఆలోచనలను పొట్లాలుగా చుట్టేసి భద్రపరిచిన అలవాట్లు, బలహీనతలు, భావోద్వేగాల వంటి సంచులన్నింటినీ జాగ్రత్తగా దులిపి దులిపి చాలా సేపు వెదికి చూసి అలసిపోయాను. పనికొచ్చే హృదయగతమైన అనుభవాలేవీ లేని డొల్ల సంచులుగానే కనిపించాయి అవన్నీ. ఆర్ద్రత, భావోద్వేగాలు, నవ్యత లేని – ప్రేమ, ఆనందం కానరాని అలవాటుగా వచ్చే చిత్తపు చెత్త ఆలోచనా సంచులే, అన్నీ ఖాళీవే, డొల్లవే. ఇలా కాదని ఎందరో సాయిభక్తుల అనుభవాల సమాహారాలైన శ్రీసాయిసచ్చరిత్ర, శ్రీసాయిభక్త అనుభవసంహిత మరియు శ్రీసాయిదీవెన మొదలైన పుస్తకాలను కాసేపు తిరగేశాను. ఆ అనుభవాలన్నీ ఎంతో సజీవంగా ఆర్ద్రతతో నిండి, ప్రేమతో తొణికిసలాడుతూ కనిపించాయి. మరి నా అంతరంగం మాత్రం ఎందుకిలా



అంతు చిక్కకుండా ఉందో అర్థం కాలేదు. అసలు అనుభవాలు అంటే ఏమిటో అవి ఎలా చెప్పుకోవాలో కొంచెం కూడా అవగతం కాలేదు నా మానసిక స్థితికి. ఆ రోజంతా అనుభవాల గురించి ఇలా ఎన్నో ప్రశ్నలు నా మనస్సుని కుదిపేశాయి. ఏది ఏమైనా ఆ గురుబంధువుతో కొంచెం జాగ్రత్తగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఈసారి అతనిని ఏమీ మాట్లాడనీకుండా నేను చెప్పాలనుకున్నది చెప్పెయ్యాలి, కుదరకపోతే అక్కడి నుండి వెళ్ళిపోవాలి అని నిర్ణయించుకున్నాను. ఎందుకంటె అంతగా disturb చేశాడతను, అనుభవాలేంటని అడిగి.

మరుసటి రోజు భోజన సమయానికి అతను మరలా కలిశాడు మమ్మల్ని. ఆ రోజు దర్శనానికి వెళ్ళి వచ్చే క్రమంలో భోజనానికి కొంచెం ఆలస్యమైందని చెప్పాడు. ఆ దర్శన వివరాలు, అతను పొందిన ఆనందాన్ని చక్కగా చెబుతున్నాడు, మేము వింటున్నాం. మధ్యలో నాకు suddenగా గుర్తొచ్చింది, అమ్మో! ఇతనిని మాట్లాడనివ్వకూడదు అని లేకపోతే నిన్నటి లాగా అతను అడిగే వాటికి రోజు మొత్తం సతమతమవ్వాలి. నా స్నేహితుడు మామూలుగానే చక్కగా వింటూ ఉన్నాడు. నేను మాత్రం కొంచెం gap కోసం ఎదురు చూసి దొరకబుచ్చుకుని నా పాండిత్య పళ్ళాన్ని అతని ముందు పరిచి, నేను మాట్లాడటం మొదలు పెట్టాను. అతను చాలా హాయిగా, హుందాగా నేను చెప్పేది వింటూనే మధ్యమధ్యలో ఆనందంగా ఊ కొడుతూ, కొంచెంసేపటికి "ఇంతకీ మీరు శిరిడీ ఎప్పుడు వచ్చారు? ఎలా వచ్చారు?" అని అడిగాడు నన్ను. నేను వెంటనే తడుముకోకుండా మూడు రోజుల క్రితం వచ్చానని, రెండు ట్రైన్స్, ఒక బస్సు మారి వచ్చానని, కొంచెం కష్టమైంది కానీ క్షేమంగా చేరాను అని అన్నాను. అతను కాసేపు నావైపు ఎగాదిగా చూశాడు. నా స్నేహితుడు కూడా నా ముఖంలోకి అలా చూస్తూ ఉన్నాడు. నాకేమీ అర్థం కాలేదు. వాళ్ళిద్దరూ కలిసి పకపకా నవ్వేశారు. అదికాదండీ, మీకు బాబా ఎలా పరిచయమయ్యారు? బాబా దగ్గరకు రావడానికి దారితీసిన పరిస్థితులేమిటి? మీరు శిరిడీకి మొదటిసారి ఎప్పుడొచ్చారు? అదీ నేనడిగింది అని చెప్పాడు సవివరంగా. అనుకున్నంతా అయ్యింది. మళ్ళా గొంతులో వెలక్కాయ పడింది. శిరిడీకి ఎప్పుడొచ్చానంటే ఆ సంవత్సరం చెప్పొచ్చు. కానీ బాబా ఎలా పరిచయం? వారి దగ్గరకు ఎలా వచ్చానంటే? ఏమి చెప్పాలో తెలియలేదు. అదీ ఇదీ అంటూ వెనుకాముందూ ఆడుతుండగా ఇంతలో నా స్నేహితుడు అందుకుని, తను బాబా దగ్గరకు వచ్చిన వివరాలు ఆయా సంఘటనలు చక్కగా చెప్పాడు. తరవాత ఆ గురుబంధువు కూడా చెప్పాడు. తాను ఇప్పుడే మొదటిసారి శిరిడీ వచ్చాననీ, తనకు బాబా గురించి తన ఊళ్ళో స్నేహితుడు చెప్పాడనీ, వెంటనే బాబా సచ్చరిత్ర పారాయణ చేశాననీ, ఆ తరవాత తనకు బాబా కలలో కనిపించి శిరిడీ రమ్మన్నారని, అందుకే వచ్చాననీ,





శరణ్యమైంది. ఇంతకీ ఏది నిందా వ్యర్థ ప్రసంగం? ఏది తప్పును తప్పుగా ఎంచి చూడటం? మనకు మాట్లాడటానికి అయిష్టంగా ఉన్నవన్నీ పరనిందా categoryలో వేసి వెళ్ళిపోతున్నామా? లేక ప్రతి చిన్నదాన్నీ ఏదో ఆదర్శమన్న భావనతో తప్పులుగా ఎంచుతూ అందరినీ గందరగోళం పరుస్తూ సాగుతున్నామా?

శిరిడీలో బాబా దర్శనానికి వెళ్ళేప్పుడు బయలుదేరింది మొదలు బాబా దర్శనం అయ్యి తిరిగి వచ్చేవరకు మొత్తం బాబా దర్శనమే. ఆ ధ్యాసలో మౌనంగా ఆనందంగా దర్శనానికి వెళ్ళిరండి అన్నారు గురువుగారు. ఇది ఒక ఆదర్శంగా తోస్తోందా? మనకు ఆచరణ సాధ్యమా? అలా వారు చెప్పినట్లుగా దర్శనానికి వెళ్ళివచ్చిన వారి అనుభవం ఏమిటి? మొట్టమొదట 'సాయిబాబా సాయిబాబా' అని నామాన్ని చెప్పిన గురువుగారిలాగా నేను నామం బయటకు చెప్పుకోవాలా? లేక ఆ తరవాత రోజుల్లో మన గాన ప్రతిభ చూసి నామాన్ని బయటకు చెప్పవద్దు, లోపలే చెప్పుకోండి అని గురువుగారు చెప్పినట్లుగా నామం లోపలకు చెప్పుకోవాలా? దీంట్లో ఏది ఆదర్శం? దేన్ని పాటించాలి?

శిరిడీకి వచ్చే కొన్నాళ్ళ ముందు చక్కగా జపమో, పారాయణో, ప్రదక్షిణలు ఏదో ఒకటి చేసుకుని రండి నియమబద్ధంగా అని నిర్దేశించారు గురువుగారు. ఇది ఒక ఆదర్శంగా తోస్తోందా? అవశ్యం పాటించాల్సిందేనా? ఒకవేళ అలా అయితే చేసుకోగలుగుతున్నామా? ప్రతి శిరిడీ యాత్రనూ ఫలవంతం చేసుకోగలుగుతున్నామా?

శిరిడీలో పరిచయాలు ఎక్కువ పెంచుకుని గావ్‌వాలె అవకండి, మీరు ఆ freshness enjoy చేయలేరు అన్నారు గురువుగారు. మరి మనం చేయగలుగుతున్నామా? సాయిభక్తులకు పాటించవలసిన ఆహార నియమాన్ని, నిద్రా నియమాన్ని సవివరంగా, సమగ్రంగా సాయిభక్తి సాధనారహస్యంలో విశ్లేషించారు గురువుగారు. ఇవి కూడా సాయిపథంలో ఆదర్శాలుగా అనిపిస్తున్నాయా? ఐతే ఆచరణకు, కనీసం వాటి అవగాహనకు మన మనస్సు ఎంత దూరంలో ఉంది? నాకెప్పుడైనా బాబాకు పెట్టే నైవేద్యం చూసి నోరూరితే కనీసం ఈ స్థితిని గురువుగారు ఫలానా దగ్గర ప్రస్తావించారని కనీసం గుర్తొస్తోందా? లేక మనస్సు హాయిగా ఆ పదార్థాన్ని ఆస్వాదిస్తోందా?

అబద్ధాలు చెప్పడం నాకు ఇష్టముండదు అన్నారు గురువుగారు. మరి ఇది కూడా సాయిపథంలో ఆదర్శమా? అబద్ధాలనే కాదు ఏదైనా వారికి ఇష్టం లేనిది విడిచిపెట్టగలగడం వారికి ఇష్టమైనది చేయగలగడం మనకు సాధ్యమా? ఒకసారి గురువుగారు ఇలా అన్నారు. మా మాష్టారుగారి ముఖంలో ప్రసన్నత కోల్పోయే పని, వారికి ఇష్టం లేని పని చేయడం నాకు ఇప్పటికీ తెలియదు అని. అంత



నిజంగా ఆ ప్రేమే ఆదర్శమా? అలా ఐతే ఆ ఆదర్శం మనలోనూ స్ఫూర్తి రగిలించాలి. ఆ ప్రేమను కలిగించాలి కదా! ఎందుకంటే ఆదర్శాలతో కలిసిన బంధాలు ఎంతో సహజమూ, దృఢమైనవని నా స్థిర విశ్వాసం. ఆ ఆదర్శమే – బాబాప్రేమ లేక గురుదేవుల ప్రేమ, ఆ ప్రేమ నిజంగా బాబా పట్ల ఉంటే సహజంగానే సాటి వ్యక్తిపై కూడా వస్తుందా? అందుకేనేమో సుదాముడు కృష్ణుడితోనే అడిగాడు, నీ పాదార్చకులతోడి నెయ్యము కావాలని ఆ పాదార్చకులతో ఆయనకేదో వ్యక్తిగత ప్రయోజనం ఉందా? ఆ ప్రేమ యొక్క లక్షణమే అలా ఉంటుందా?

సాయిపథంలో ఒకే దైవం(బాబా) అనేది ఆదర్శమా? అది సాధ్యమా? వారికి ఒక్కరికి మాత్రమే మన హృదయంలో చోటుందా? లేక houseful అయిపోయిన cinema hallలో extra chair తెప్పించినట్లు బాబాకి ఒక extra chair తెప్పించేలా నా మనస్సు ఉందా?

అనూచారంగా మన ఇంట్లోనూ సమాజంలోనూ ఉన్న పూజాతంతులు, ఆచార వ్యవహారాలూ, పండుగలూ, ఇవన్నీ జరుపకపోవడం సాయిపథంలో ఒక ఆదర్శమా? మనకు, బాబాకు ఉన్న ప్రేమ బంధం సాక్షిగా వాటికి మనం ఎంత దూరమయ్యాము? లేక దూరమయ్యామని మన చుట్టూ ఉన్న సమాజాన్ని నమ్మిస్తే చాలునా?

కుల, మత, జాతి, వర్గ, ప్రాంత, వయో భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని గౌరవించడం, సమాదరించడం, మన గురువుతో బంధమున్న ప్రతి ఒక్కరినీ గురుబంధువుగా ప్రేమించడం సాయిపథంలో ఆదర్శమా? ఇది ఎంత వరకు మనకు సాధ్యం? వరకట్నాలను తీసుకోకపోవడం, వాటిని ఏ రూపేణా ప్రోత్సహించకపోవడం సాయిపథంలో ఒక ఆదర్శమా? అలా మనం చేయగలమా?

పరనిందా ప్రసంగాల్లో పాల్గొనవద్దు అన్న బాబా మాట మనకు సాయిపథం ఫ్యామిలీలో మొదటి ప్రిన్సిపల్ కావాలన్నారు గురువుగారు. పరనింద చేయకపోవడమే కాదు, ఆ ప్రసంగాల్లో కూడా పాల్గొనవద్దని సారాంశం. ధర్మాచరణలో ఆత్మవిమర్శ మాత్రమే ఉచితం అని మాష్టారుగారు అన్నారు. ఐతే తప్పును తప్పుగా కుండబద్దలుకొట్టి చెప్పాల్సి వచ్చినప్పుడు మాత్రం నీళ్ళు నములుతూ, దానికి పరనింద అని ముసుగు వేసుకుని గమ్మున ఉండటాన్ని పిరికితనంగా అంటే ఇంకా అసహ్యమైన మన మానసిక స్థితిగా చెప్పారు గురువుగారు. ఆదర్శాలే నిలువెత్తు మనిషి రూపమై, మనిషే ఆదర్శాల దర్శన రూపమైన అసామాన్యమైన జీవనం వారిది. మరి వారికున్న ధైర్యం నాకెక్కడ నుండి వస్తుంది? కనీసం ఆచరణ ఉన్నవాడు ఆయనను ప్రేమతో అనుసరించేవాడు, నిజాయితీగా, నిబ్బరంగా ఉంటాడు. నిజాయితీ ధైర్యాన్నిస్తుంది. ఇలా చూసినా నాలాంటి వాడికి పిరికితనమే/అవకాశవాదమే





తనకు ఎంతో సంతోషంగా ఉందనీ చెప్పుకొచ్చాడు. చెప్పడం ముగించి మళ్ళా నన్నడిగాడు, మీరెలా వచ్చారు అని. మళ్ళా నేను మాత్రం ఏదో యాంత్రికంగా నేను శిరిడీ వచ్చిన సంవత్సరం, బాబా గురించి నాకు చెప్పిన వ్యక్తుల గురించి, గుర్తొచ్చినవన్నీ చెప్పాను. చెప్పేటప్పుడే ఏదో వెలితి నాలో. వాళ్ళు మాత్రం ఆనందంగా విన్నారు.

తిరిగి roomకి వచ్చాక, మళ్ళా అసలేమి జరిగిందో నాకు అర్థం కాలేదు. అసలు అతనిని మాట్లాడనీయకూడదని కదా నేననుకున్నది. మరలా ఇలా జరిగిందేమిటి? అని ఆలోచనలో పడ్డాను. సరే అతను నన్ను అడిగితే అడిగాడు, బాబా దగ్గరకు ఎలా వచ్చానో చెప్పడం అంత కష్టమైన విషయమా? వాళ్ళిద్దరూ ఎలా చెప్పారో అలాగే చెబితే సరిపోతుంది కదా అనిపించింది. కానీ ఎన్నో ప్రశ్నలు మనస్సును మళ్ళా చుట్టుముట్టాయి. బాబా వద్దకు ఏ సంవత్సరంలో వచ్చాము? ఎలా వచ్చామన్న సంఘటనలు కొన్ని చెబితే ఆ ప్రశ్న నిజంగా సమాధానపడుతుందా? ఉదాహరణకు పరీక్షలు గట్టెక్కడానికనో, ఆరోగ్యం స్థిమితపడటానికనో ఇలా మనం బాబా వద్దకు వచ్చిన వ్యక్తిగత సమస్య చెప్పవచ్చు. కానీ ఇన్ని సంవత్సరాల్లో బాబాతో పెనవేసుకున్న మనకున్న ప్రేమైక బంధంలో ఆ మొట్టమొదటి సంఘటన ప్రభావమూ, పాత్ర ఎంత? గురుదేవులు చెప్పినట్లు అది ఒక మిషే ఐతే, అసలు కారణమేమిటి? వీటిల్లో కార్యకారణ సంబంధాల్లో మన మనస్సుకు ఆ మొదటి సంఘటనలు ఎలా అర్థమయ్యాయి, ఆ తరవాతి క్రమంలో బాబాతో అనుగ్రహబంధం పెనవేసుకోవడానికీ, దృఢపడటానికీ దారితీసిన సంఘటనలు, అనుభవాలు మనస్సుకు ఎలా అవగతమౌతున్నాయి. బాబా చెప్పినట్లు, నాకు అల్లా కొంత మందిని అప్పగించారు, వారి బాగోగులు అన్నీ నేనే చూసుకోవాలి, మొదట నా వారు రకరకాల మిషల మీద నా వద్దకు వస్తారు. వచ్చాక జీవితంలో స్థిమితం చిక్కి నన్ననుసరించి వెంట నడుస్తారు. అవన్నీ మిషలే ఐతే బాబా వెంట అనుసరించి నడవడమే వారి వద్దకు మనం లాగబడ్డ అసలైన కారణమా? ఈలోపు ఈ నిమిత్త మాత్రమైన అనుభవాలను, మిషలనూ, హేతుబద్ధంగా వాస్తవిక కోణంలో చెప్పుకోవడానికి మనస్సుకు ఏమైనా ఆటంకం ఉందా? ఒకవేళ అలా ఉంటే బాబా గురించి తెలుసుకోవడానికీ, వారిపట్ల ప్రేమ కలగడానికి, కలిగిన ప్రేమ పెరిగి వికసించడానికి జరిగిన ఎన్నో సంఘటనలు మరియు అనుభవాలు కేవలం మిషలైనా కూడా వాటిని మనం ఏ దృక్పథంతో చూస్తున్నాము. ఆ సంఘటనలు నీటి బుడగలవంటివైతే కాదుకదా? అనే సందేహం కలిగింది. ఎందుకంటె ఆ అనుభవాలు బాబా



ప్రసాదించినవి, మనం కష్టాల్లో ఉన్నప్పుడు గట్టెక్కించినవి. అది సరే అసలు చెప్పగలిగే కారణాలతో, సందర్భాలతో కలిగేది నిజంగా ప్రేమేనా? అందుకే అది మిష అయ్యిందా? నిమిత్త మాత్రం అయ్యిందా? అలా అయినంత మాత్రాన ఆ అనుభవాలేమన్నా తక్కువా! అవి బాబా ప్రసాదమేగా! బాబా వద్ద పొందే అంత సజీవమైన సహజమైన ప్రేమ, నాలాంటి పామరులకు ఎలా కలిగింది? అసలు కలిగిందా? బాబా వద్దకు మీరు ఎలా ఆకర్షితులయ్యారు? వారి గురించి మీరు ఎలా తెలుసుకున్నారని ఎవరన్నా అడిగితే ఏమని చెప్పాలి? ఈ అనుభవాలనే చెప్పుకోవాలా? వీటిల్లో వేటికి సమాధానం వెదికినా అన్నీ కారణాలు దొరకని కారణాలుగా – మిషలుగానే కనిపిస్తున్నాయే. అన్నింటినీ మించి మీరు బాబా వద్దకు ఎలా వచ్చారని అడిగితే, అసలు మీరు ఏ purposeతో వచ్చారు అని అర్థమా? లేక మీరు బాబా దగ్గరకు ఏమి సాధించడానికి వచ్చారని అర్థమా? జీవితంలో ఎక్కడా దొరకని ప్రేమ ఏదో ఇక్కడ దొరికిందా? లేదా దొరుకుతుందనే నమ్మకం కుదిరిందా? బాబా దగ్గరకు వచ్చి ఇన్ని సంవత్సరాలైనా అసలు మనమెందుకు ఇక్కడికి వచ్చాము అనే విషయం కొద్ది కొద్దిగానైనా అవగతమౌతోందా? నడిచి ఇంత దూరం వచ్చాక, వేసేసిన అడుగులను అనుభవాల రూపంలో చెప్పాలా? లేక ఇంకా వేయవలసిన అడుగుల పట్ల ఉండే నియమాలు – జాగ్రత్తలు చెప్పాలా? మనసుకు చెప్పుకున్న ఏ కారణమూ, ఏం సంఘటనా, ఏ మిష బాబా ప్రేమ ముందు నిలవలేక తేలిపోతుంటే ఏమని చెప్పాలి? ఎలా చెప్పాలి? కేవలం వారి ప్రేమ కోసమే ఇక్కడకు వచ్చామనీ, ఆ ప్రేమను తెలుసుకోవడానికి దారి తీసిన సంఘటనలు, అనుభవాలు వారి ప్రేమలో భాగమేననీ, ఆ ప్రేమ ఒక్కటే చాలనీ ఎలుగెత్తి అరవాలా? మూసుకుపోయిన హృదయ కవాటాలను తెరిచి, అణగారిపోయిన ఆలోచనా ప్రవంతులను తెంపి, మన అణువణువు ప్రేమతో నింపుతున్న ఆ ప్రేమమూర్తికి దిక్కులు పిక్కటిల్లేలా జేజేలు పలకాలా? లేక ఆ ప్రేమానుభవంలో తన్మయంగా అలా గమ్ముగా ఉండిపోవాలా? అన్నీ ప్రశ్నలే, సమాధానాలేవి? మరలా ఆ గురుబంధువు నాలోని ఎన్నో ప్రశ్నలను తట్టిలేపాడు. నిన్నోరకంగా ఈ రోజు మరొక రకంగా, రోజు మొత్తాన్ని తలకిందులు చేసేలా మరలా disturb చేశాడు. మరుసటి రోజు ఇక లాభంలేదు అని అతనిని పొరపాటున కూడా కలవకూడదని నిర్ణయించుకున్నాను. దానికి తగిన ఏర్పాట్లు కూడా చేసుకున్నా.

తరవాత రెండు రోజులుపాటు ఆ గురుబంధువు నాకు కనిపించలేదు. హమ్మయ్య అనుకుని నా స్నేహితుడితో యథాప్రకారం తిరుగుతున్నాను. ఆ పక్కరోజు అతను సరిగ్గా సమాధి మందిరంలో కనిపించాడు నాకు. బాబా ముందు కూడా నాకు అతనిని చూస్తే కొంచెం బెరుకుగా, భయంగా





సాయిపథం అంటేనే ఒక్క మాట కూడా పెగల్లేదు నాకు, మరి సాయిపథంలో ఆదర్శాల గురించి ఏమి చెప్పాలి? ఆ గురుబంధువు ఇవన్నీ అడిగినప్పుడు no donations బోర్డు గురించి కూడా అడిగాడు. no donations గురించి వ్యక్తిగతంగా నేనేమి చెప్పగలను? ఎందుకంటే వ్యక్తి స్థాయిని దాటి నేను ఏ కార్యక్రమాల నిర్వహణలో పెద్దగా పాల్గొనే అవకాశం రాలేదు. మరి వీటి గురించి నాకెలా తెలుస్తాయి? ఐతే గురుదేవులు ఏమి చెప్పారు వీటి గురించి? అంతకన్నా ముఖ్యంగా వారి జీవితం అంతా ఎలా సాగింది?

వారు ఒకసారి అన్నారు... నేనెవరినీ పిలవను, అలాగని ఎవ్వరినీ తిరస్కరించను, నేను బాబాలో ఒక నిధిని చూశాను, ఆ బాబా ప్రేమను నేను మీ అందరితో పంచుకుంటున్నాను. నేను మిమ్మల్ని అందరినీ బాబా ప్రసాదంలా చూస్తాను. నేనెవ్వరి దగ్గరా ఏమీ తీసుకోను, ఆశించను అని అన్నారు గురుదేవులు. నేను చెయ్యి అంటూ చాస్తే బాబా ముందు తప్ప ఇంకెక్కడా చాచను అని అన్నారు. ఆయన చుట్టూ ఆయన్ని కొలిచే ఇన్ని వందల వేలమంది ఉన్నా, వారు ఆధారపడింది, పడేది బాబా మీద మాత్రమే. పక్క వ్యక్తి నుండి ఏమీ ఆశించకుండా ప్రేమగా వారి కష్టానికి స్పందించగలగడం, ఏమీ ఆశించకుండా ప్రేమతో ఉండగలగడం, కనీసం ఏమీ ఆశించకుండా మన తోటి వారు బాగుండాలని కోరుకోవడం మనకు సాధ్యమేనా? అసలు ఏ దేబిరింపులు లేకుండా బ్రతకడం మనకు సాధ్యమా? గురువుగారికి మనకు ఏమి సంబంధం, మనం చెప్పేదంతా జాగ్రత్తగా విని, మన నుండి ఏమీ ఆశించకుండా, మన కష్టం తీరాలని, చేయవలసిందంతా చేసే గొప్ప వ్యక్తి ఆయన. మరి ఆయన నుండి మనం పొందిన స్ఫూర్తి ఏమిటి? ఈ సూత్రాలన్నీ ఇమిడుతాయా? ఈ no donations అన్న మాటలో? అయినా అర్థంకాని విషయాలు ఎన్ని references తీసినా నా మట్టి బుర్రకు అర్థం కాదు.

మనకు గురుదేవులిచ్చిన అయాచితమైన ప్రేమ మన సాటి, తోటి వ్యక్తితోనన్నా పంచుకోగలుగుతున్నామా? ప్రేమ సరే కనీసం పక్కవాణ్ణి తిట్టుకోకుండా ఉండగలుగుతున్నామా? లేక ఇంకా పక్క వారికి హాని చేసే పనుల్లోనే పూర్తిగా నిమగ్నమై ఉన్నామా? ఈ రోజుకీ మాతృమూర్తి, గురుపత్ని మన అమ్మగారు తోటి వ్యక్తులతో ఉండే తీరు, వారు అందరిపై చూపించే నిర్మలమైన ప్రేమ మనకు ఏ పాఠమూ చెప్పడం లేదా? వారి ఆ ప్రేమలో బహుకొంచెం అలవర్చుకున్నా మన జీవితం ధన్యం. ఎదుటి వారి నుండి ఏమీ ఆశించకుండా సహాయం చేయడం, నిష్కల్మషంగా అందరినీ ప్రేమించడం గురువుగారికి, వారి కుటుంబానికి సహజ లక్షణం, బాబా వరప్రసాదితం.



ఎవ్వరూ లేకుండా అక్కడ ఉండేదేంటీ? దానంతట అది ఎలా నడుస్తుంది?

బాబా కేంద్రంగా, బాబా మార్గంగా, బాబా గమ్యంగా, మన కోరికలు, భావోద్వేగాలు, అన్నింటితో, బాబా చుట్టూ అల్లుకున్న ఒక బంధం అది. మన జీవితంలో అది ఒక భాగమవడం కాదు జరగాల్సింది, మన total జీవితమే ఆ పథంలో ఒక భాగమవ్వాలి, అదే సాయిపథం అంటే అని అన్నారు.

మరొక సందర్భంలో స్పష్టతతో కూడిన పరిపూర్ణత (clarity and fullfilment) సాయిపథం అంటే అని చెప్పారు. అంటే మనం ఎంత చిన్నదైనా, పెద్దదైనా, మనం పొందాల్సిన/పొందిన దానిపట్ల స్పష్టత, ఆ పొందేది పరిపూర్ణంగా, ఆసాంతమూ పొందడం, ఎటువంటి అపరాధ భావాలు, చిరాకులూ, విచారాలూ లేకుండా హాయిగా జీవితాన్ని స్పష్టతతో పరిపూర్ణత వైపుకు నడిపించుకోవడమే సాయిపథం అని వారు చెప్పింది నాకర్థమయ్యింది.

మన జీవితమంతా experiencing and expressionగా ఉండాలి. ఉచ్ఛ్వాసలో experience, నిశ్వాసలో expressing ఇదే సాయిపథం అన్నారు మరో సందర్భంలో. ఇంకోసారి బాబా మార్గం happiness through happiness, ఏవేవో కష్టాలు అనుభవించి, ఎప్పుడో వచ్చే ఆనందం కోసం ఎదురు చూడటం కాదు, మార్గంలో ప్రయాణించే మొదటి అడుగు నుండే ఆనందంగా ఉండాలి, చివరకు పొందేది ఆనందమై ఉండాలి. అదే సాయిపథం అంటే అని అన్నారు. ఇంకా చెప్పాలంటే, బాబా దగ్గర ప్రాపంచికమూ, ఆధ్యాత్మికమూ అంటూ రెండు లేవు. మనం జీవించేది ఒక్క జీవితమే. సాయిపథం అంటే ప్రాపంచికమూ, ఆధ్యాత్మికమూ రెండూ వేర్వేరుగా విరుద్ధంగా ఉండటం కాదు. ఒకదాని కోసం ఇంకోదాన్ని త్యాగం చేయడం కాదు.

మరొక సందర్భంలో బాబా అద్దం వంటివారు. వారిని చూస్తూ, నేర్చుకుంటూ, సరిచూసుకుంటూ, సరిచేసుకుంటూ, మనం చక్కటి human beingsగా మారాలి. ఊరకే పండో ఇంకోటో పెట్టి నైవేద్యం అనడం కాదు. నిజమైన human beingsగా మారడం ద్వారా మనకు మనమే బాబాకు నైవేద్యం అవ్వాలి, అదే సాయిపథం అంటే అన్నారు గురువుగారు.

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి. కానీ ఒక్క మాటలో చెప్పాలంటే, గురుదేవుల జీవితం మొత్తం అణువణువు క్షుణ్ణంగా అర్థం చేసుకుంటే, చేసుకుని ఆచరిస్తే, వెరసి అలా వారిలా జీవించడమేనా సాయిపథం అంటే? ఏమో ఆలోచనలకే అందడం లేదు.





అనిపించింది. అబ్బా ఇతను ఇంకా ఇక్కడే ఉన్నాడే. మరలా కలిస్తే ఈసారి అతను ఏమి అడుగుతాడో అన్న కంగారులో త్వరత్వరగా బాబాకు దణ్ణం పెట్టుకుని వడివడిగా బయటకు వెళ్ళిపోతున్నాను. బయటకు వెళ్ళాక మొత్తానికి అతను ఒక ప్రదేశంలో నాకు ఎదురుపడ్డాడు. పలకరించాడు. తాను ఆ రోజే శిరిడీ నుండి బయలుదేరుతున్నాననీ, తనకు శిరిడీ బాగా నచ్చిందని, ఈ సారి వచ్చినప్పుడు మరిన్ని రోజులు ఉండాలనుకుంటున్నాననీ చెప్పాడు. అతనిని చూస్తే నేను మొదటిసారి శిరిడీ వచ్చినప్పుడు నన్ను నేను చూసుకుంటున్నట్లుగా ఉంది. సరే అని చెప్పి నేను అక్కడి నుండి బయలుదేరుతుండగా, అతను నన్ను వెనక్కు పిలిచి train food parcels ఎక్కడ ఉంటాయని అడిగాడు. సరే నేను చూపిస్తానని తనతో కూడా hotelకి వెళ్ళాను. అక్కడ వాళ్ళు parcels సర్దుతూ ఉండగా, అతను నాతో మాట్లాడుతూ, తాను గురుదేవుల సన్నిధానానికి ఆ రోజు ఉదయం వచ్చాననీ, అక్కడ గురుదేవుల videos audios చాలా బాగున్నాయని చెప్పాడు. నేనూ కొంచెం అటూఇటుగా ఒక నవ్వు నవ్వి ఊరుకున్నాను. ఎందుకంటె అంతకుమించి ఏమి చేసినా, ఒక్కమాట మాట్లాడినా ఏమౌతుందో నాకు గత నాలుగు రోజుల అనుభవం ఉంది. ఇక ఆ parcels తీసుకుని ఇద్దరం బయటకొస్తుండగా అతను ఏదో ఆలోచిస్తూ, పరధ్యానంగా, నన్ను ఇలా అడిగాడు....ఏమండీ ఇంతకీ ఆ సత్సంగాలు విన్న తరవాత నాకొక సందేహం వచ్చింది అన్నాడు. అయిపోయాంరా అనుకుంటూనే, ఏమిటా సందేహం అని అడిగాను. సాయిపథం అంటే ఏమిటి? సాయిపథంలో ఉన్న ఆదర్శాలు ఏమిటి? వాటిని మనం ఎలా పాటించాలి? అని అడిగాడాయన. చచ్చింది గొర్రె. ఆస్తిక మహాసభలకు పూర్తి నాస్తికుణ్ణి పిలిచి ఉపన్యాసం చెప్పమన్నట్లు, ఇతను వచ్చి వచ్చి నన్నే అడిగాడు ఏంటా అని మథనపడిపోయాను. మొదట కొంచెం అతని మీద అసహనం, మరికొంచెం కోపం వచ్చాయి. మనకు తెలియంది ఎవరన్నా అడిగితే ఉచితంగా వచ్చేది కోపమేగా, ఏం చేస్తాం? మొత్తానికి నిభాయించుకుని, గురువుగారు అదే సత్సంగంలో చెప్తుంటారు కదా అన్నాను కొంచెం గుర్రుగా. అయ్యో చెప్పారండీ గురువుగారు. కానీ ఇంకోసారి విపులంగా వింటే బాగుంటుందని అడిగానన్నాడతను. వెంటనే నేను, నాకు గత మూడురోజులుగా బాగాలేదని చెప్పి వడివడిగా అక్కడి నుండి వెళ్ళిపోయాను. ఆ ప్రదేశం వదిలైతే దూరంగా వెళ్ళిపోయానేకానీ, అతను అడిగిన ప్రశ్నల నుండి మాత్రం కాదు. ఆ ప్రశ్నలు నా మదిలో తిరుగుతూనే ఉన్నాయి తెంపు లేకుండా.

మళ్ళా నా ఏకాంతంలో అతనడిగిన ప్రశ్నలు నన్ను తిరిగి తిరిగి ప్రశ్నించాయి. అసలు ఎవరో అడిగారనికాదు, ఇంతకీ సాయిపథం అంటే ఏమిటి? సాయిపథంలో ఆదర్శాల సంగతి తరవాత



ఆలోచిద్దాం, కానీ వాస్తవంగా సాయిపథం అంటే ఏమిటి? అనే ప్రశ్న బాగా తాకింది నాకు. పోనీ సాయిపథాన్ని నా స్థాయికి నిర్వచించలేకపోయినా కనీసం అది నాకు ఎలా అర్థం అయ్యింది?

సాయిపథం అంటే గురుదేవులా(వారి జీవితమా)? సాయిపథమంటే గురువుగారి నివాసమా(వారి సన్నిధా)? సాయిపథమంటే ఒక గొప్ప జీవన విధానమా? సమాజం పట్ల, మన చుట్టూ ఉండే వ్యక్తుల పట్ల మన understandingలో వచ్చే మార్పా సాయిపథమంటే? ఆ మార్పు మనలో వస్తోందా? మనం గమనించుకోగలుగుతున్నామా? సాయిపథమంటే ఆనందపథమా? ఎంత నిశ్చింతగా ఆనందంగా ఉన్నాం జీవితంలో, ఆనందజీవనం సాయిపథం అన్నారు గురువుగారు. అదేనా సాయిపథం అంటే మరి అలా ఆనందంగా ఉండటం ఎలా?

సాయిపథమంటే శిరిడీలోని సత్సంగ ప్రాంగణమా? ఆ ప్రాంగణంలోని ప్రతి సంవత్సరం జరిగే కార్యక్రమాలా (activities)? సాయిపథమంటే మనం వెళ్ళే సత్సంగమా? ఆ సత్సంగాల్లో జరిగే యాక్టివిటీసా? లేక సాయిపథమంటే తక్కిన ప్రపంచానికి మనం గురువుగారు అంటే ఏమిటో వారి గురించి మనం చెప్పేటువంటిదా? సాయిపథమంటే గురువుగారి చిత్రపటమా? లేక వారి చిత్రపటాన్ని పెట్టుకుని పూజించుకునే ప్రక్రియా? సాయిపథమంటే మనం ప్రతిరోజూ బాబా దగ్గర పెట్టుకునే దీపమా? చదువుకునే నిత్యప్రార్థనా? రోజులో మనం బాబా దగ్గర వేసుకునే time table? వాటి నేపథ్య నియమమా? నా ఫోటో ఒకటి పెట్టుకుని సత్సంగానికి పోతూ నాలుగుసార్లు శిరిడీ వెళ్ళొస్తే సాయిపథమా? అని అడిగారు గురువుగారు, సాయిపథమంటే అదేనా?

సాయిపథమంటే గురుదేవులు ఎంతో ఉన్నతంగా, ఆదర్శంగా ప్రారంభించిన గొప్ప పత్రికా? సాయిమార్గంలో చొప్పించిన, చొప్పించబడుతున్న ఎన్నో ఛాందస భావాలనూ, దురాచారాలనూ ఎండగడుతూ, కుల మత ప్రాంత వర్గ భేదాలకు వివక్షతలకూ అతీతంగా, సాయిని సాయిగా చూపుతూ, ప్రతి సామాన్యుడూ తాను స్వంతం చేసుకునేలా, అతి సామాన్యంగా అందరూ ఆచరించేలా చక్కటి మార్గాన్ని నిర్దేశిస్తూ అందుకు అడ్డుగా ఉన్న వాటిని నిర్ద్వందంగా ఖండించే సుజ్ఞాన ఖడ్గం, ఎందరి అజ్ఞాన తిమిరాలనో బాపుతూ సాయినాథుని ప్రేమజ్వాలలు వెదజల్లుతూ దూసుకుపోయి సూటిగా లక్ష్యాన్ని చేరే ఎక్కుపెట్టిన బాణం, ప్రతి హృదయమందూ జ్ఞాన దివ్వెలను వెలిగించేందుకు, వెలిగించి సాయిపట్ల మరెన్నో అంశాలపట్ల చక్కటి జిజ్ఞాస రగులుకొల్పి, నిరంతరాయంగా వెలిగే సాయి ధునిలా, ఆ 'సాయినాథుని వారు' సంకల్పించిన అక్షర మహాయజ్ఞం. ఎవ్వరికీ అర్థంకాని





అంతుబట్టని సంప్రదాయాలను భక్తి, జ్ఞానం పేరుతో కొనసాగిస్తూ, ఆధ్యాత్మికత అంటే ఎన్నో ఆంక్షల పర్వంలా, వ్యర్థాచారాల ఒరవడిగా, శుష్కవేదాంత ప్రవచనా ఉపన్యాసాలుగా అనుకుని మగ్గిపోతున్న ఎందరో అభాగ్యులకు ఆధ్యాత్మిక స్వేచ్ఛావాయువులు ఊది, ఆధ్యాత్మికతను సరికొత్త పుంతలను తొక్కించిన పవిత్రమూ శుద్ధమైన అమృతభాండం. దాన్ని పానం చేసిన వారికి మృతములేని భక్తి జ్ఞాన ప్రేమలు వారి స్వంతం. కానీ ఇదంతా సాయిపథం పత్రిక గురించి నాకు తెలిసిన అంశాలు. మరి ఇంతకీ సాయిపథం అంటే ఇదేనా?

ఒకసారి శ్రీకాకాసాహెబ్ దీక్షిత్ బాబా వద్దకు వచ్చి శిరిడీ నుండి వెళ్ళవచ్చా అని అడుగుతారు. వెళ్ళవచ్చు అంటారు బాబా. ఎక్కడికి అని పక్కన ఎవరో అడగ్గా చాలా పైకి అని చెబుతారు బాబా, మార్గం ఏది అని దీక్షిత్ అడిగితే, అక్కడికి పోవడానికి చాలా మార్గాలున్నాయి, శిరిడీ నుండి కూడా ఒక మార్గం ఉంది, మార్గం చాలా ప్రయాసకరమైనది, మార్గమధ్యంలో ఉన్న అడవిలో పులులు, తోడేళ్ళు ఉన్నాయని చెబుతారు బాబా. మార్గదర్శకుని వెంట తీసుకుపోతే? అని దీక్షిత్ అడుగగా, అప్పుడు కష్టమే లేదని బాబా చెప్తారు. శిరిడీ నుండి కూడా ఒక మార్గముంది అని అన్నారు కదా బాబా! ఆ మార్గమేనా సాయిపథం అంటే? సాయిపథం అంటే బాబా చూపిన మార్గం, వారు నడచిన బాట అని చెప్పారు గురువుగారు. ఆ మార్గమేనా శిరిడీ నుండి కూడా ఒక మార్గముందని బాబా చెప్పిన, నడచి చూపించిన సాయిపథం?

సాయిపథం పత్రిక మొట్టమొదటి సంచికలో "సాయిపథగాములారా కదలిరండి!" అన్న పిలుపులో సాయిపథం అంటే ఏమిటో చక్కగా విశదపరచారు గురువుగారు. సాయిపథం అంటే సద్గురుపథం అనీ, అందరు మహాత్ములు ఆచరించి బోధించిన విశ్వజనీనమైన ఆధ్యాత్మిక సంప్రదాయమనీ చెప్పారు. 'సాయి అనే గమ్యానికి సాయి అనే రహదారి' అన్నారు, అదేనా సాయిపథం? పలు సందర్భాలలో వివిధ సత్సంగ సంభాషణల్లో, ఆయా సందర్భావసరాలనుబట్టి అడిగిన వ్యక్తులను బట్టి గురుదేవులు చక్కగా ఎన్ని రకాలుగా చెప్పారు సాయిపథం అంటే ఏమిటి అని. మన కష్టానికో, కోరికకో, అవసరానికో, ఆనందానికో మనకు అండగా నిలబడేది సాయిపథం అంటే! మనం సాయిపథానికి అండగా నిలబడటం కాదు, సాయిపథమే మనందరికీ అండగా నిలబడుతుంది అని చెప్పారు గురువుగారు. సాయిపథం మనకు కావలి, మన జీవన గమనంలోని ప్రతి అడుగులోనూ కావలి. సాయిపథానికి మాత్రం మనం ఎవ్వరం అవసరంలేదు, నాతో సహా అన్నారు గురుదేవులు. మరి